AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews
akshithatelugudaily
ఆదివారం 13, జూలై 2025
సంపుటి : 15
సంచిక : 250
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure

# న్యాయ వృత్తి రాచబాట కాదు

- చేసే వృత్తిని, చేసే పనిని ప్రేమించగలగాలి
- కోర్టు తీర్పులపై సమగ్ర అవగాహనతో ఉండాలి
- న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ఇదే ఛాన్స్
- నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్







వివరాలు 2లో..



న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. వృత్తిని, చేసే పనిని ప్రేమించాలి. అప్పుడే సరైన ఫలితాలు పొందగలుగుతాం. ప్రస్తుతం న్యాయవ్యవస్థలో ఎన్నో సవాళ్లు ఉన్నాయి. కొన్ని కేసుల విచారణ దశాబ్దాల పాటు సాగటం ఆందోళనకరం అని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ-లో 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి జస్టిస్ బీఆర్ గవాయ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పీఎస్ నరసింహ, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్‌పాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ..న్యాయవాదులు నిరంతరం తమను తాము నిరూపించుకోవాల్సి ఉందన్నారు.

## బిల్లు పెండింగ్‌లో ఉంటే ఆర్డినెన్స్ ఏంటి?

బీసీలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి మోసం చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ ఆరోపించారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో తీర్మానం చేయడం అంటే బీసీలను మరోసారి మోసగించడమేనని విమర్శించారు.



- బీసీలను మోసం చేసేందుకే ఆర్డినెన్స్
- ఎన్నికలు త్వరగా ముగించాలనే ఆర్డినెన్స్ ప్రతిపాదన
- బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు

వార్త 2లో

## కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

- కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రక నిర్ణయాలు
- వీటిని అభినందించలేకపోతున్న బిఆర్ఎస్
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

వార్త 2లో



## అనురాగ్ వర్సిటీలో స్లాబ్ కూలి నలుగురికి గాయాలు

మేడ్చల్, అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్ జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి చెందిన అనురాగ్ యూనివర్సిటీలో శనివారం ప్రమాదం జరిగింది. పోచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ సమీపంలో ఈ ఘటన చోటు-చేసుకుంది. స్లాబ్ కూలి నలుగురు కూలీలకు గాయాల



య్యాయి. వెంటనే వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఇద్దరి కూలీల పరిస్థితి విషమంగా ఉండటంతో ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్నారు. ఎఫ్‌టీఎల్‌లో నూతనంగా నిర్మాణాలు చేపడుతున్నారని గతంలో అనురాగ్ యూనివర్సిటీపై పలువురు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో మీడియాను కూడా యూనివర్సిటీ- సిబ్బంది లోపలికి అనుమతించలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కూలీల కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు ఆస్పత్రికి చేరుకున్నారు. ఈ ఘటనకి సంబంధించి వివరాలు తెలియాల్సి ఉంది.



## స్కూటీలు, తులం బంగారమేది?

- ప్రభుత్వంపై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శలు

ఈ ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడం కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఎన్నికల ముందు అమ్మాయిలకు స్కూటీలు, పెళ్లికి లక్ష రూపాయల నగదు, తులం బంగారం ఇస్తామని చేసిన హామీల్లో ఏ ఒక్కదాన్ని కూడా ఈ ప్రభుత్వం నెరవేర్చలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

వార్త 2లో

## సిఎం రేవంత్‌తో మహేంద్ర దేవ్ భేటీ



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

సీఎం రేవంత్ రెడ్డిని ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ ఎస్.మహేంద్ర దేవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో ఈ భేటీ- జరిగింది. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లే అంశంపై ఇరువురి మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్టు- సమాచారం. సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలన్న విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్న ముఖ్యమంత్రి.. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంతో పాటు- సేవా రంగం అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు.

## రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు

- వాహనాల ఫిట్‌నెస్, డ్రైవింగ్‌పై అవగాహన
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

వార్త 2లో



వార్త 2లో



## నేడు ఉజ్జయిని మహంకాళి బోనాలు

భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
నేడు పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం రేవంత్

# బిల్లు పెండింగ్‌లో ఉంటే ఆర్డినెన్స్ ఏంటి?

### బీసీలను మోసం చేసేందుకే ఆర్డినెన్స్

### ఎన్నికలు త్వరగా ముగించాలనే ఆర్డినెన్స్ ప్రతిపాదన

### బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

: బీసీలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి మోసం చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ ఆరోపించారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో తీర్మానం చేయడం అంటే బీసీలను మరోసారి మోసగించడమేనని విమర్శించారు. శనివారం ఢిల్లీలో లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఆ బిల్లుపై ఏమి తేల్చకుండా ఆర్డినెన్స్ తీసుకురావడంలో ఉన్న మతలబు ఏంటని ప్రశ్నించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిలపెట్టుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటి వరకు నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో బీసీ డిక్లరేషన్‌కు సంబంధించిన కనీస ప్రస్తావన ఎందుకు చేయలేదని నిలదీశారు. సెప్టెంబర్‌లోపు బీసీ రిజర్వేషన్లను తేల్చాలని తెలంగాణ హై కోర్టు ఆదేశించిందని.. కాబట్టే ఎన్నికలు త్వరగా నిర్వహించి మరోసారి బీసీలని మోసం చేయడానికే రేవంత్‌రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని విమర్శించారు. రాష్ట్రపతి దగ్గర 42శాతం రిజర్వేషన్‌లకు సంబంధించిన బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు ఆర్డినెన్స్ తీసుకువస్తే.. ఆ బిల్లుకి గవర్నర్ ఎలా ఆమోదం తెలుపుతారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కి కనీస ఇంగిత జ్ఞానం లేదని, బీసీల జీవితాలతో చెలగాటం ఆడుతూ వారిని రాజకీయ అస్త్రాలుగా మార్చుకునే ప్రయత్నం చేస్తోందని లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే పూర్తి స్వేచ్ఛ ఆయా రాష్ట్రాలకు ఉందని నొక్కిచెప్పారు. రిజర్వేషన్లు కల్పించేందుకు ఒక ప్రత్యేక కమిషన్ ఏర్పాటు- చేసి రాష్ట్రంలో ఏ కులానికి సంబంధించిన జనాభా ఎంత ఉందో లెక్కలు తేలిస్తే న్యాయస్థానాల్లో వాదన నిలబడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. రిజర్వేషన్లలో వివిధ కులాలకు సంబంధించిన గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదని నిలదీశారు. కులాలకు సంబంధించిన జనాభా ప్రామాణిక గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తే కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ వాదన నిలబడే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు- చేసిన బుర్ర వెంకటేశం ఆధ్వర్యంలో కమిషన్ బాధ్యతలను ఎందుకు సరిగ్గా నిర్వర్తించలేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వివిధ కులాలకు సంబంధించిన ప్రామాణిక గణాంకాలు వెంటనే విడుదల చేయాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. 2021లో వికాస్ కిషన్‌రావు వర్సెస్ మహారాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కేసులో స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు- బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించినప్పుడు 50 శాతానికి మించకూడదనే నిబంధనను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పాటించిందా అని నిలదీశారు. బీఆర్ఎస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు రిజర్వేషన్ల పేరుతో బీసీలను గతంలో వంచించాయని మండిపడ్డారు. ఇప్పుడు ఇదేవిధంగా రేవంత్‌రెడ్డి బీసీలను దగా చేసి ఓట్లు-దండుకొనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

# కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

### కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రక నిర్ణయాలు

### వీటిని అభినందించలేకపోతున్న బిఆర్ఎస్

### పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కీలకమైన ఈ నిర్ణయాలను అభినందించేందుకు కూడా భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్‌కు మనసు రావడం లేదని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. విపక్షాల తీరుపై విమర్శలు గుప్పించారు. గతంలో ఎన్నో బిల్లుల విషయంలో భారత రాష్ట్ర సమితి.. భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇచ్చింది. బీసీలకు మేలు జరిగే నిర్ణయంపై మాత్రం కేసీఆర్ నోరు విప్పడం లేదు. కడుపునిండా విషం పెట్టుకొని కౌగిలించుకొన్నట్లుగా విపక్షాల ధోరణి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి బీసీలకు రిజర్వేషన్ల పెంపు అంశంపై ఏనాడూ దృష్టి పెట్టలేదు. మేం సాధించిన రిజర్వేషన్ల పెంపును.. కవిత తన విజయంగా చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. బీసీ రిజర్వేషన్ల పెంపు ప్రక్రియను మేము చేపట్టినప్పుడు కవిత జైలులో ఉన్నారు. తిహాడ్ జైలులో ఉన్న కవిత బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఎప్పుడు పోరాటం చేశారో చెప్పాలి. ఆమె మాటలు విని తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది. కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ఆమెకైనా స్పష్టత ఉందా? అని ఎద్దేవా చేశారు. ఇదిలావుంటే మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా ఎందుకు మార్చారో భారత రాష్ట్ర సమితి నేతలు చెప్పాలని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. చర్చకు రాకుండా సీఎం రేవంత్‌రెడ్డిని ఎందుకు దూషిస్తున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీలో అర్థవంతమైన చర్చ జరగాలని ప్రజలు ఆశిస్తున్నారని తెలిపారు. నీటిపారుదల శాఖ గురించి తాము మాట్లాడుతుంటే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

# స్కూటీలు, తులం బంగారమేది?

### స్కూటీలు, పెళ్లికి లక్ష నగదు, తులం బంగారం ఏవీ

### ప్రభుత్వంపై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శలు

**రంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

ఈ ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడం కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఎన్నికల ముందు అమ్మాయిలకు స్కూటీలు, పెళ్లికి లక్ష రూపాయల నగదు, తులం బంగారం ఇస్తామని చేసిన హామీల్లో ఏ ఒక్కదాన్ని కూడా ఈ ప్రభుత్వం నెరవేర్చలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పర్యటనలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను టార్గెట్ చేసిన ఆమె, ఈ ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడం కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని ఆరోపించారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తరచూ వెళ్లే వ్యక్తిగా, రాష్ట్రానికి తక్కువ సమయాన్ని కేటాయిస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ-లు మొత్తం కాంగ్రెస్ కార్యకర్తలతోనే నిండి ఉన్నాయని ఆరోపించిన కవిత, సీఎం సొంత జిల్లా అయిన మహబూబ్ నగర్‌లో అంబులెన్సులకు డీజిల్ లేక అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయని మండిపడ్డారు. రేషన్ షాపుల్లో పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో 50 శాతం వరకు నాణ్యతలేని దొడ్డుబియ్యమే ఉండటం దారుణమని వ్యాఖ్యానించిన ఆమె, దీనిని ఆధారాలతో నిరూపిస్తామని చెప్పారు. మరోవైపు ఉచిత బస్సు ప్రయాణాల పేరుతో గ్రామాలకు వెళ్లే బస్సులను తక్కువ చేశారని, ఫ్రీ పథకాలు అందిస్తామనే చెప్పి సేవలు కట్ చేసిన దారుణ పాలన ఇది అని విమర్శించారు. ఇప్పటికే ఈ ప్రభుత్వం రెండు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని కూడా ఆమె ఆరోపించారు. ఇది పనిచేసే ప్రభుత్వం కాదు... ప్రజలే వెంటే ఉండి పని చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని హేళన చేసిన కవిత, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# న్యాయ వృత్తి రాచబాట కాదు

### చేసే వృత్తిని, చేసే పనిని ప్రేమించగలగాలి

### కోర్టు తీర్పులపై సమగ్ర అవగాహనతో ఉండాలి

### న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ఇదే ఛాన్స్

### నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్







**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. వృత్తిని, చేసే పనిని ప్రేమించాలి. అప్పుడే సరైన ఫలితాలు పొందగలుగుతాం. ప్రస్తుతం న్యాయవ్యవస్థలో ఎన్నో సవాళ్లు ఉన్నాయి. కొన్ని కేసుల విచారణ దశాబ్దాల పాటు సాగటం ఆందోళనకరం అని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ-లో 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి జస్టిస్ బీఆర్ గవాయ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పీఎస్ నరసింహ, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్‌పాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ..న్యాయవాదులు నిరంతరం తమను తాము నిరూపించుకోవాల్సి ఉందన్నారు. కోర్టు తీర్పులకు సంబంధించి సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం న్యాయవాద విద్యలో ప్రవేశించే వారి సంఖ్య పెరుగుతోంది. ఏఐ, డేటా ప్రైవసీ విషయంలో అనుకూల, ప్రతికూల ప్రయోజనాలు ఉన్నాయి. సరైన మార్గదర్శకత్వం ఉంటేనే.. నైపుణ్యం సాధించగలమన్నారు.మెంటార్‌షిప్‌ను ఒక బాధ్యతగా భావించాలన్నారు. జస్టిస్ గవాయ్ తన ప్రసంగంలో యువ న్యాయవాదులకు, న్యాయ రంగ ప్రవేశిస్తున్న విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. నేటి ప్రపంచంలో న్యాయవ్యవస్థ ముందున్న సవాళ్లను గుర్తు చేసిన ఆయన, మన దేశం వివిధ లీగల్ ఛాలెంజెస్‌ను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో, న్యాయవాదులు, న్యాయ సేవలో ఉన్న వారు 'ఎవరేం చెబుతున్నారు' అనే విషయాన్ని క్షుణ్ణంగా వినడం చాలా ముఖ్యం అన్నారు. న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించే సమయం ఆసన్నమైంది. సరైన పద్ధతిలో దాన్ని వినియోగించుకుంటే, ఇది తీర్పులను వేగంగా ఇవ్వడంలో దోహదపడుతుందని సీజేఐ పేర్కొన్నారు. విద్యార్థులు, వారి కుటుంబాలు విదేశీ డిగ్రీల కోసం ఆర్థికంగా భారమవ్వకూడదని హెచ్చరించిన ఆయన, మన దేశంలోనే నాణ్యమైన న్యాయ విద్య ఉంది. విదేశీ డిగ్రీల వల్ల మన టాలెంట్ పెరుగుతుందనుకోవడం తప్పు. మన టాలెంట్ మన పనితనంతో నిరూపించుకోవాలి. ఫారిన్ డిగ్రీల కోసమే కుటుంబాలను అప్పుల పాలుచేయడం అవసరం లేదని చెప్పారు. మనం ఏ పని చేస్తున్నా, అది ఎంత మనసు పెట్టి చేస్తున్నాం అనేది ముఖ్యం. న్యాయ రంగంలో విశ్వాసం, నిబద్ధత, , ప్రజల సేవకే ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన యువ న్యాయవాదులకు సందేశమిచ్చారు. ఈ స్నాతకోత్సవం సందర్భంగా డిగ్రీలు అందుకున్న విద్యార్థులు, వారి కుటుంబాల్లో ఉత్సాహం కనిపించింది. ముఖ్య అతిథుల ప్రసంగాలు యువతలో ఆశాభావాన్ని పెంపొందించాయి. నల్సార్ యూనివర్సిటీ-తన స్థాయిని నిరూపించుకుంటూ న్యాయవిద్యా రంగంలో దేశానికి ప్రతిభావంతులైన న్యాయవాదులను అందించడంలో ముందుండుతుందని చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ పేర్కొన్నారు.

# రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు

### వాహనాల ఫిట్‌నెస్, డ్రైవింగ్‌పై అవగాహన

### మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి







**నల్లగొండ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. వాహనాల ఫిట్‌నెస్, డ్రైవింగ్‌పై అవగాహన లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. శనివారం నల్లగొండలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. తెలంగాణలో 17 ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్‌లు నిర్మిస్తున్నామని చెప్పుకొచ్చారు. 15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాప్‌కి వెళ్తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రాష్ట్రం వాహన సారథిలోకి ఎంట్రీ- అయిందని చెప్పారు. వాహనాల ఫిట్‌నెస్, పొల్యూషన్ అన్నీ వాహన సారథిలో చూసుకోవచ్చని తెలిపారు. ఏఐ ద్వారా డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇచ్చేలా చేస్తున్నామని అన్నారు. యాక్సిడెంట్‌లు చేస్తే లైసెన్స్‌లు వెంటనే రద్దు చేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆటోమేటిక్ -టె-స్టింగ్ స్టేషన్, స్క్రాప్ పాలసీ, ఈవీ పాలసీ తీసుకువచ్చామని నొక్కిచెప్పారు. డ్రైవింగ్ - ట్రైనింగ్ సెంటర్లు వస్తున్నాయని...అక్కడ - ట్రైనింగ్ తీసుకున్న తర్వాతనే లైసెన్స్‌లు వస్తాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలో రూ.8 కోట్లతో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇది తెలంగాణలోనే రెండవ ఆ-టూ సెంటర్ అని ఉద్ఘాటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో పొన్నం ప్రభాకర్ కేబినెట్‌లో కొట్లాడారని గుర్తుచేశారు. నిజాం కాలంలో మొదటి డిపో నార్కెట్‌పల్లి అని ఇప్పుడు 60 బస్సులు ఉన్నాయని.. ఇంకో 20 బస్సులు కావాలని సూచించారు. నల్లగొండ డిపోను నూతనంగా నిర్మించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



# కమ్యూనిస్టు యోధుడు దొడ్డ నారాయణ రావు మృతి బాధాకరం

## ఎర్నేని వెంకటరత్నం బాబు

**కోదాడ అక్షిత ప్రతినిధి**



కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రానికి చెందిన సిపిఐ నేత, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, విప్లవ ధీరుడు, దొడ్డ నారాయణ రావు మృతి చాలా బాధాకరమని కోదాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. శనివారం చిలుకూరు గ్రామంలో నారాయణరావు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దొడ్డ నారాయణ రావు నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడ్డ మహోన్నతమైన వ్యక్తి, 1940వ దశాబ్దంలో నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, పోరాట పటిమగల వీరుడు, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు ఉమ్మడి నల్గొండ జిల్లా సిపిఐ మాజీ కార్యదర్శి, చిలుకూరు మాజీ ఎంపీపీ దొడ్డ నారాయణరావు ప్రజాసేవకే జీవితం అంకితం చేసిన వ్యక్తి నారాయణరావు అనిఅన్నారు. చిలుకూరు గ్రామం మరియు మండల అభివృద్ధిలో నారాయణరావు పాత్ర కీలకమన్నారు. గ్రామ సర్పంచిగా, ఎంపీపీగా,సింగిల్ విండో చైర్మన్ గా, బాధ్యతలు చేపట్టి పదవులకు వన్నె తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని, ఆయన జీవితకాలం కొనసాగించిన పోరాట పటిమను ఆదర్శంగా చేసుకొని నేటి యువతీ యువకులు, కమ్యూనిస్టు యోధులు, కార్యకర్తలు, నాయకులు, ఆయన ఆశయాలను కొనసాగించాలని, మరోసారి కీర్తిశేషులు దొడ్డ నారాయణ రావు కి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సానుభూతిని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు, కోదాడ మున్సిపల్ మాజీ వార్డు కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు, డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు, డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, వేమూరి విద్యాసాగర్, రావెల కృష్ణారావు, శేషు, మరియు ప్రజలు తదితరులు పాల్గొని వారికి ఘన నివాళులు నివాళులర్పించారు.

# క్యారీ బ్యాగులు ఆకు ప్లేట్లను పంపిణీ చేస్తున్న అంతంపేట

## పంచాయతీ కార్యదర్శికొంపెల్లి సైదులు

**మునుగోౕ, అక్షిత ప్రతినిధి:**



పర్యావరణం పై మక్కువతో ప్లాస్టిక్ వస్తువులను నిషేధించాలని సూచన చేస్తూ క్యారీ బ్యాగులను మోదుగు ఆకులు ఇస్తారులను సింగిల్ యూస్ ప్లాస్టిక్ సంబంధించిన వస్తువులను తాను విధులు నిర్వహిస్తున్న అంతంపేట గ్రామంలోని వ్యాపారవేత్తలకు మరియు టిఫిన్ సెంటర్లో యజమాన్యానికి తన సొంత ఖర్చుతోతెచ్చిన వస్తువులను అంతంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి కొంపల్లి సైదులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తోడ్పడాలని పిలుపునిస్తూ తాను విధులు నిర్వహిస్తున్న గ్రామం నుంచే చైతన్యం తీసుకురావాలని ఆయన కంకణం కట్టుకున్నారు. ఇది ఇలా ఉండగాపంచాయతీ కార్యదర్శి సైదులు చేస్తున్న పనిని పలువురు సామాజిక మాధ్యమాలలో అభినందనలు తెలుపుతున్నారు.

# దొడ్డ నారాయణరావు మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు.

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అనంత ప్రకాష్.

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డ నారాయణరావు మరణం పట్ల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అనంత ప్రకాష్ తీవ్ర విచారణ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి తెలియజేశారు. దొడ్డ నారాయణరావు తెలంగాణ సాయుధ పోరాటంలో విరోచితమైన పాత్రను నిర్వహించారని, అంతేకాకుండా పిఎసిఎస్ చైర్మన్గా, చిలుకూరు మండల అధ్యక్షునిగా, పేద ప్రజల కోసం నిరంతరం సేవలందించిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. అతని జీవించి ఉన్నంతకాలం అనేక ఒడిదుడుకులు వచ్చిన ఎర్రజెండాను వినకుండా తన నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం పనిచేయడం అంటే దేశంలో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా వామపక్ష ప్రజాస్వామ్య లౌకిక శక్తులను ఏకం చేసి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

# వాహనదారులు మద్యం సేవించి చిక్కుల్లో పడొద్దు




**వరంగల్, అక్షిత బ్యూరో:**

వాహనదారులు మద్యం సేవించి వాహనం నడిపి చిక్కుల్లో పడొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా రోడ్డుప్రమాదాలకు కారణమవుతున్నారని, అటువంటి ప్రమాదాల్లో వారు స్వయంగా ప్రాణాలు కోల్పోయే ఘటనలు కూడా సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కారణంగా అనేక కుటుంబాలు తీరని నష్టాన్ని చవిచూస్తున్నా యని, ఈ నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ తరఫున డ్రంక్ అండ్ డ్రైవ్ నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

# జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని జర్నలిస్టులకే ఇవ్వాలి



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి :**

కొల్లాపూర్ పట్టణంలోని బొంగరాల మిట్ట వద్ద ఉన్న సర్వే నెంబర్ 72లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తూ గతంలో ప్రొసీడింగ్ వచ్చిందని ఇదే స్థలంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గత 18 రోజుల నుంచి కొల్లాపూర్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట దీక్షలు చేస్తున్న జర్నలిస్టులు జర్నలిస్టులకు కేటాయించిన 72 సర్వే నెంబర్ లోని ప్లాట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు బచ్చలకూర కుర్మయ్య అధ్యక్షతన కార్యక్రమాన్ని ఉద్దేశించి టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షులు రామచందర్ నియోజవర్గ కన్వీనర్ జలకం మద్దిలేటిలతో కలిసి టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ కృష్ణ మాట్లాడుతూ సర్వే నెంబరు 72 లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ ప్రొసిడింగ్ ఇవ్వడంతో పాటు రూ. ఎనిమిది లక్షలు ఖర్చు చేసి బండను బ్లాస్టింగ్ చేసి సదరం చేశారు. కానీ ఇళ్ల స్థలాలను జర్నలిస్టులకు ఇవ్వడంలో గత ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ఈ ప్రభుత్వం అయినా ఇళ్ల స్థలాలు ఇస్తారని ఎదురు చూసి తప్పని పరిస్థితుల్లో దీక్షలకు దిగితే ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా ఇళ్ల స్థలాల కోసం దీక్షలు చేస్తున్న జర్నలిస్టులను కార్యకర్తలుగా ముద్ర వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు జర్నలిస్టులపై కక్ష సాధింపు చర్యలకు దిగకుండా సర్వే నెంబరు 72 లోనే ఇళ్ల స్థలాలను కేటాయించి పెద్ద




మనసు చాటుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు మల్లికార్జున సాగర్, సీనియర్ జర్నలిస్టులు సీపీ నాయుడు, కారంగి గోవిందు,రమణ,భాను ప్రకాష్,మల్లేష్, స్వాములు, రమేష్,తరుణ్,సురేంద్ర,రాము తదితరులు ఉన్నారు.

# డంపింగ్ యార్డ్ ని తక్షణమే తరలించాలి...ఆకుల సతీష్ ..



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో గత ఐదు సంవత్సరాలుగా సర్వే నెంబర్ 186 నందు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఏ డంపింగ్ యార్డ్ లో ఆనుకొని డబుల్ బెడ్ రూమ్ లో మరియు డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాల నిర్మాణం జరిగింది. డబుల్ బెడ్ రూమ్ నందు ప్రజలు నివాసం ఇవ్వడం జరగడమే కాకుండా గత ఐదు సంవత్సరాలుగా నిజాంపేట్ కార్పొరేషన్ డంపింగ్ యార్డ్ జవహర్ నగర్ కి చెత్త తరలించడానికి కాంట్రాక్టర్లకి దాదాపు 25 కోట్లు పైన చెల్లించిన మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మరియు బిఆర్ఎస్ పార్టీ కార్పొరేషన్ మేయర్ అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే కాంట్రాక్టర్ల నుంచి కమిషన్ల కోసమే కొనసాగించారు. ఇప్పుడు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికార పార్టీ నాయకులు కనీసం సమస్యను పరిష్కరించడానికి ప్రాసెస్ యూనిట్ 5 కోట్లతో ఏర్పాటు చేసే అవకాశం ఉన్న చేయకపోవడంలో ఉద్దేశం అదే కనిపిస్తుందని, తక్షణమే డంపింగ్ యార్డ్ ని తరలించాలని లేదంటే డంపింగ్ యార్డ్ ప్రాసెస్ యూనిట్ ని సర్వే నెంబర్ 284లో ఏర్పాటు చేయాలని మరియు డంపింగ్ యార్డ్ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ మరియు కమిషన్ పై విజిలెన్స్ విచారణ జరపాలని లేనియెడల డబుల్ బెడ్ రూమ్ ప్రజలతో కలిసి డంపింగ్ యార్డ్ ని ముట్టడిస్తామని ఆకుల సతీష్ మరియు డబుల్ బెడ్ రూమ్ లో వాసులు నిరసన తెలిపి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ లో వాసులు మరియు ఇతర ప్రజలు పాల్గొన్నారు..

# కల్తీ కల్లు తయారు చేసే వాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి..

## అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఆర్ లక్ష్మి..

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**



కుత్బుల్లాపూర్ మండలంలో కల్తీ కల్లు తయారు చేసే వాళ్ళపైన కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఆర్ లక్ష్మి ప్రభుత్వాన్ని కోరారు కూకట్పల్లిలో జరిగిన కల్తీ కల్లు ఘటన మరి ఎక్కడ జరగకుండా అధికారులు తనిఖీలు చేయాలని డిమాండ్ చేశారు రోజువారి కూలీలు కల్తీ కల్లు కు అలవాటు పడి అనారోగ్యాల పాలవుతున్నారని మతిస్థిమితం కోల్పోయి వ్యవహరిస్తున్నారని కల్తీ కల్లు వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అతి చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు కావున ప్రభుత్వం స్పందించి కల్తీ కల్లు తయారు. చేసేవాళ్లపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డ్రగ్స్ లాగే కల్తీకల్లు పై ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని డిమాండ్ చేశారు కూకట్ పల్లిలో కల్తీ కల్లు వల్ల ప్రాణాలు కోల్పోయిన వారి కి ప్రభుత్వం కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు కల్లు కాంపౌండ్లలో అధికారులు తనిఖీలు చేయాలని డిమాండ్ చేశారు..

# ఖబర్దార్ గాదారి కిషోర్..

## నీ పాలనలో అన్ని నేరాలు-ఘోరాలే...

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకన్న యాదవ్

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**



తుంగతుర్తి నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయడానికి వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, జిల్లా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి పై, పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పై, స్థానిక శాసనసభ్యులు మందుల సామెలు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఖబర్దార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న అన్నారు. వారు పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ నీ హయాంలో.. తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడింది.. ఇసుక దందా, భూదందాలతో కోట్లాది రూపాయల కొల్ల గొట్టావు.. గత ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు పరిధిలో 51 వేల ఓట్ల తో వోడ గొట్టారు.. ప్రాజెక్ట్ అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం.. కమిషన్ లు అంటేనే బి ఆర్ ఎస్ ప్రభుత్వం.. మా నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే నియోజకవర్గంలో ఎక్కడ తిరగనియ్యం.. మీ హయాంలో నియోజకవర్గంలో ఏ ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు వచ్చిందా.. ఏ ఒక్కరికైనా ఇందిరమ్మ ఇల్లు వచ్చిందా.. నువ్వు రెండుసార్లు ఎమ్మెల్యేగా ఉండి తుంగతుర్తి నియోజకవర్గం దోపిడీ చేశావు, దొంగ నోట్ల దందా, భూ దందాలు, ఇసుక మాఫియా చేసి వేల కోట్ల రూపాయలు కొల్ల బెట్టావ్.. రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతు సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తున్నాడు.. భారతదేశంలో 29 రాష్ట్రాలలో ఎక్కడ కూడా సన్నబియ్యం ఇవ్వడం లేదు. మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు సన్న బియ్యం ఇచ్చిన ఘనత మాదే అని అన్నారు.

# ఐఐటీ సీట్లు పొందిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఘన సన్మానం

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఇటీవల జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షలో అద్భుత విజయాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఐఐటీ ఖరగ్పూర్లో సిఎస్ఇ సీటు పొందిన బట్టు ఆశ్రితవల్లి, ఐఐటీ మద్రాస్లో మెకానికల్ ఇంజినీరింగ్ సీటు పొందిన రమావతి సుకుమార్, %×××% బాసర సీటు పొందిన జడ్పీహెచ్ఎస్ పెంచిపెంచికల్దిన్న పాఠశాలకు చెందిన సద్దల గీతిక లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన గీతికకు లయన్స్ క్లబ్ తరఫున రూ. 8000 ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది .క్లబ్ అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, “లయన్స్ క్లబ్ ఎప్పుడూ సేవా ధోరణితో ముందుంటుంది. ముఖ్యంగా ప్రతిభను ప్రోత్సహించేందుకు, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు మద్దతుగా నిలవడమే మా లక్ష్యం,” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్పర్సన్ మధు,ప్రభాకర్ రెడ్డి, జడ్పీహెచ్ఎస్ పెంచికల్ దిన్నే ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు, క్లబ్ కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి నాగేశ్వరరావు సరికొప్పుల, సీనియర్ సభ్యులు శ్రీరామ్ రెడ్డి, కందిబండ శ్రీనివాస్ రావు, , గుండా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..



# ఆకునూరులో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



రాష్ట్రంలో కుల గణన సర్వే ఆధారంగా రానున్న స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీకి బీసీలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని కాంగ్రెస్ చేర్యాల మండలం అధ్యక్షులు కొమ్ము రవి, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నానిబాబు, బీసీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జి అంబటి అంజయ్య గౌడ్ లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో బస్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు.

# లకుడారంలో సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

**కొండపాక, అక్షిత ప్రతినిధి:**

బీసీలకు 42% చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందని బిసి జిల్లా అధ్యక్షులు కందూరి ఐలయ్య అన్నారు. ఈ సందర్భంగా శనివారం కొండపాక మండలంలోని లక్డారం గ్రామంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత చరిత్రలో ఎన్నడు లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగనన చేసి బీసీలకు 42% రిజర్వేషన్లను క్యాబినెట్ ఆమోదించబడిందని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి బీసీలు కృతజ్ఞతలు తెలుపుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ వెన్నంటే ఉంటామని హామీ ఇస్తున్నామని, గతంలో ఏ ప్రభుత్వం తీసుకొని నిర్ణయాన్ని ఎస్సీ సంఘాలు ఎస్సీ వర్గీకరణ కావాలని, ఎన్నో సంవత్సరాలుగా ఉద్యమాలు చేస్తున్నా కానీ, ఏ ప్రభుత్వం చేయని ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్ ప్రభుత్వం చేసి మాట నిలబెట్టుకున్న సందర్భంగా లకుడారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సీఎం రేవంత్ రెడ్డి మరియు గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ తూముకుంట నర్సారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అండాలమ్మ నాగపురి మురళి, పత్తిరి రాము, స్వామి, చిరమైన మహేష్, గ్రామ అధ్యక్షులు మంజ స్వామి, దేవి భూపాల్, కందూరి రాజు, అక్బర్, కరుణాకర్, ఎర్ర రాజు, పెంటయ్య ఎల కొండయ్య, ఎర్ర నరసయ్య, గర్భ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# సెక్యులర్, సోషలిస్టు పదాలు మన జీవన విధానాలు

## సంపాదకీయం...

సెక్యులర్, సోషలిస్టు, అనేవి రెండు పదాలు కాదు, చేరాల్సిన గమ్యం వైపు ఐక్యమత్యంగా సాగాల్సిన జీవన విధానాలు. వీటిని రాజ్యాంగ పీఠిక నుండి తొలగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆర్ఎస్ఎస్ డిమాండ్ చేస్తుంది. యజమాని ఆజ్ఞను అమలు చేయడం 'సేవకుల' విధి. అందుకే ఉపరాష్ట్రపతి ధన్‌ఖర్, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తో పాటు అనుచర మీడియా బృందం రంగంలోకి దిగింది. ఇందిరా గాంధీ 21 నెలల ఎమర్జెన్సీని 'సంవిధాన్ హత్య' (రాజ్యాంగ హత్య గా) చెబుతున్న ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులు రాజ్యంగ మౌలిక స్వభావాన్ని శాశ్వతంగా హత్య చేసేందుకు సిద్ధమవుతున్నారు. జాతీయోద్యమంలో భాగస్వాములు కాని వారు, బ్రిటిష్ పాలకులకు అరడజనుసార్లు క్షమాభిక్ష వేడుకున్న వారు, స్వాతంత్ర్య సమరంలో పురుడుపోసుకున్న సోషలిస్టు, సెక్యుర్ భావాలను రద్దు చేయాలని కోరుతుండడం తీవ్ర అభ్యంతరకరం. తరాల నాటి మత రాజ్యాన్ని ఆధునిక కాలంలో నిర్మించాలనే లక్ష్యంతో పనిచేసే ఆర్ఎస్ఎస్ భారత రాజ్యాంగాన్ని గుర్తించడానికే చాలకాలంగా నిరాకరించింది.

వాజ్‌పేయి ప్రధానిగా వున్న కాలంలోనే రాజ్యాంగ సమీక్ష పేరుతో మార్చడానికి ప్రయత్నించింది. మొన్నటి ఎన్నికల్లో 400 స్థానాలు సాధించి మొత్తం రాజ్యాంగాన్నే చుట్టచుట్టేయాలని ఆశించారు. దేశ ప్రజలు విజ్ఞతతో గత స్థానాల్లోనే 60 సీట్లు కోత కోసేశారు. అయినా బీహార్ నితీష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ల ఊతకర్రలతో రాజ్యాధికారాన్ని నిలబెట్టుకున్నారు. బిజెపి సంఖ్యా బలం బలహీనపడినా, దాని తీరు మారకపోగా మరింత ఉద్ధృతంగా హిందూత్వ రాజ్య నిర్మాణం వైపు పరుగులు తీస్తున్నది. రాజ్యాంగం మొత్తాన్ని తక్షణం మార్చడం సాధ్యం కాదు కాబట్టి ముక్కముక్కగా మార్చుకుంటూ వస్తున్నారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ ఒకే పన్ను, ఒకే భాష, ఒకే ఎన్నిక, ఒకే విద్య ఇలా అనేక బహుళత్వాలు ఒకే విధానంగా మారిపోతున్నాయి. ఇప్పుడు ఏకంగా రాజ్యాంగ పీఠిక మీద దాడికి సిద్ధమయ్యారు.




### సోషలిజం- సెక్యులరిజం

సోషలిజం, సెక్యులరిజం భావాలు జాతీయో ద్యమంలో పురుడు పోసుకున్నాయి. విజ్ఞప్తులు, విన్నపాలతో సాగుతున్న జాతీయోద్యమం 1905 తర్వాత క్రమంగా వేగం పుంజుకుంది. దీన్ని గమనించిన బ్రిటీష్ పాలకులు మత విభజన ద్వారా ప్రజల ఐక్యతను దెబ్బతీసి, తమ దోపిడి పాలన కొనసాగించుకోవడం కోసం 1905లో బెంగాల్ ను మత ప్రాతిపదికన విభజన చేశారు. సామ్రాజ్యవాదుల కపటత్వాన్ని కుల, మత, ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రజలు ప్రతిఘటించారు. బుద్ధి మారని బ్రిటీష్ పాలకులు ఎనిమిది సంవత్సరాల వ్యవధిలో ముస్లిం లీగ్, హిందూ మహాసభ అనే మత సంస్థలకు ఊపిరి పోశారు. మత విద్వేషాలకు అంకుర్పారణ చేశారు. ఈ మత సంస్థలు మతం చాటున ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తుంటే దేశ ప్రజలు మాత్రం హిందూ, ముస్లిం, సిక్కు భాయి భాయి అంటూ నలుదిక్కులూ పిక్కటిల్లేలా నినదిస్తూ స్వాతంత్ర్యం కొరకు పోరాడారు. స్వాతంత్ర్యం సాధించిన తర్వాత మనం నిర్మించబోయే వ్యవస్థ ఎలా వుండాలనే చర్చ జాతీయోద్యమంలో చాలా కాలంగా జరుగుతూ వచ్చింది. 1857 తిరుగుబాటు లక్ష్యం పాత భూస్వామ్య రాజరిక వ్యవస్థను పునరుద్ధరించడం. 1885 తర్వాత బ్రిటీష్ పాలన కింద ప్రాతినిథ్య ప్రజాస్వామ్యం డిమాండ్, 1921 తర్వాత సంపూర్ణ స్వాతంత్ర్య సాధన అంతిమ లక్ష్యంగా మారింది. సంపూర్ణ స్వాతంత్ర్యం అంటే ఏమిటీ అనేదానికి భారత కమ్యూనిస్టు పార్టీ స్పష్టమైన, శాస్త్రీయమైన మార్గాన్ని చూపింది. 1922లో గయలో జరిగిన జాతీయ కాంగ్రెసు 37వ వార్షిక మహాసభలో 17 అంశాలతో కూడిన సామాజిక, ఆర్థిక ప్రణాళికను కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది. ఆ అంశాలు నేటికీ ఆచరణీయమే. మన దేశంలోని భిన్న మతాలు, జాతులు వాటి ఆచారాలు, విశ్వాసాలు, సంప్రదాయాలు, సాంస్కృతిక జీవన విధానాలకు చట్టబద్ధమైన రక్షణ కల్పించకుండా ప్రజల మధ్య ఐక్యతను సాధించలేమని జాతీయోద్యమ నాయకులు గుర్తించారు. అందుకే హిందూ–ముస్లిం–సిక్కు భాయి భాయి లాంటి నినాదాలు వచ్చాయి. జీవన విధానంలో సెక్యులరిజం అంతర్భాగమైంది. సెక్యులరిజం అనే పదాన్ని రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఎందుకు ప్రస్తావించలేదని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ను ఓ జర్నలిస్టు ప్రశ్నిస్తే 'రాజ్యాంగంలోని ప్రతి పదంలో సెక్యులరిజం వుందని, రాజ్యాంగానికి అదే ఆత్మ అని' జవాబిచ్చారు. భూస్వామ్య ప్రతినిధులు, సంస్థానాధీశులు రాజరికాన్ని కోరుతుంటే, నూతన వ్యాపార ధనాఢ్య వర్గాలు పెట్టుబడిదారీ వ్యవస్థను డిమాండ్ చేస్తుంటే, స్వాతంత్ర్యం కోసం సర్వం త్యాగం చేసిన ప్రజలు మాత్రం సామాజిక, ఆర్థిక సమానత్వాన్ని కోరుకున్నారు. అందుకే తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తమ ప్రభుత్వ మార్గం సోషలిస్టు మార్గం అనాల్సి వచ్చింది. రాజ్యాంగ మౌలిక స్వభావంపై మరింత స్పష్టత ఇవ్వడానికి రాజ్యాంగ పీఠికలో వున్న సార్వభౌమ, ప్రజాస్వామ్య, గణతంత్ర పదాలకు తోడుగా 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 'సామ్యవాద, లౌకిక, సమగ్రత' అనే పదాలను చేర్చారు. దీనిని సవాల్ చేస్తూ నాటి రాజ్యసభ ఎంపీ సుబ్రమణ్యస్వామి, అడ్వకేట్ అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ, బలరామ్ సింగ్ సుప్రీం కోర్టులో పిటిషన్లు వేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ తో కూడిన డివిజన్ బెంచ్ ఈ పిటషన్లను కొట్టి వేస్తూ "రాజ్యంగ పీఠిక నుండి సోషలిస్టు, సెక్యులర్ పదాలను తొలగించాల్సిన అవసరం లేద"ని చెప్పింది. 1994లో ఎస్.ఆర్ బొమ్మై వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా మధ్య జరిగిన కేసులో "లౌకిక స్వభావం మన రాజ్యంగ మౌలిక స్వరూపం అని" మరోసారి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయినా ఆర్ఎస్ఎస్ తీరు మారలేదు. మత ప్రాతిపదికన ఏర్పడిన పాకిస్తాన్ పరిస్థితి ఏమిటో కళ్ల ముందు కనిపిస్తున్నా, మత రాజ్యాన్ని దేశంలో నిర్మించాలనుకోవడం ఏ మాత్రం విజ్ఞత అనిపించుకోదు. ప్రజలను విభజించి పాలించాలనుకున్న బ్రిటీష్ సామ్రాజ్యవాదులు, జాతి రాజ్య నిర్మాణం పేర ఉన్మాదులుగా మారిన హిట్లర్, ముస్సోలినీలు చరిత్ర గర్భంలో కలిసిపోయిన విషయం మరువరానిది.

# స్థానిక ఎన్నికలను వాయిదా వేయడానికే బిసిల రిజర్వేషన్ డ్రామా

**కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో చేపిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు**

**మంత్రి వర్గంలో ఎంబీసీలకు చోటు ఏది**

**అఖిలపక్షం పెట్టకుండా ఏకపక్షంగా చేయడం బీసీలను అన్యాయం చేయడమే**

**దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**అక్షిత బ్యూరో :**

స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికే బిసిల రిజర్వేషన్ డ్రామా అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు అని ఆయన అన్నారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో పేర్కొన్న ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు అని ఆయన గుర్తు చేశారు. మంత్రి వర్గంలో ఎంబీసీలకు ఎందుకు చోటు కల్పించలేదు అని అన్నారు. బీసీ బిల్లు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఘరానా మోసం చేస్తుంది. అఖిలపక్షం పెట్టకుండా ఏకపక్షంగా చేయడం బీసీలను అన్యాయం చేయడమే అని ఆయన అన్నారు. బిల్లు ఆమోదం కోసం కేంద్రం వద్ద రేవంత్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదు అని ఆయన తెలిపారు. గతంలో రాజస్థాన్, కేరళ, బీహార్ లో ఇలాంటి జీఓలు ఇస్తే కోర్టుల్లో నిలబడలేదు అని ఆయన తెలిపారు. తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టకుండా 70 శాతం రిజర్వేషన్లు ఎలా అమలవుతాయి 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు వదిలి పెట్టే ప్రసక్తే లేదు అని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చట్టం చేస్తే బీసీ రిజర్వేషన్ అమలవుతుందని రేవంత్ రెడ్డి కి కూడా తెలుసని, అయినారాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తో బీసీ రిజర్వేషన్లు ఎలా సాధ్యమన్నారు. తెలంగాణలో ఇప్పటికే 56 శాతం రిజర్వేషన్లు అమలులో వుంది. బీసీ డిక్లరేషన్ సభలో బిజెపి గానీ కేంద్ర ప్రభుత్వం పేరు ఎత్తకుండా సుప్రీం కోర్టు గోడలు బద్దలు కొట్టి అయినా బీసీ రిజర్వేషన్లు తెస్తామన్న



కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం మీద నెట్టేస్తూ బీసీలను మోసం చేస్తుందన్నారు. తెలంగాణ బిసి ప్రజలు, బీసీ మేధావులు అన్నీ గమనిస్తున్నారు. బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, వెలుగురి వల్లపు రెడ్డి, మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ ముక్కమల్ల బాలయ్య, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, ఆర్వపల్లి సరిత నరసింహ, గాజుల ఆంజనేయులు, మాధవరం జనార్ధన్ రావు, నీల రవికుమార్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, రాయినబోయిన శ్రీను, బొడ్డుపల్లి మహేందర్, అరెకంటి రాములు, కేతావత్ శంకర్ నాయక్, ఎర్ర యాదగిరి, సత్యనారాయణ, కడారి సైదులు, గోసుల శివ, కర్నాటి రవి, శిమర్ల కృష్ణ, రమావత్ తులసిరామ్, గుండాల వెంకట్, ఆడారపు హరికృష్ణ మైనంపల్లి ప్రవీణ్, శ్రీశైలం, వడ్త్య గణేష్, నార్య నాయక్, తదితరులు ఉన్నారు.

# రోడ్డు నిర్మాణం కోసం పచ్చని చెట్లు తొలగింపు..

**ప్రైవేట్ వెంచర్ రోడ్డు ఏర్పాటుకోసం పచ్చని చెట్లు తొలగుస్తున్న దుండగులు..**

**మీడియా..వివరణ కోరితే సమాధానం దాటవేస్తున్న మున్సిపల్ కమీషనర్..**

**ఫారెస్ట్ అధికారుల అనుమతిలేకుండా చెట్లు తొలగిస్తున్నట్లు సమాచారం**




**మేడ్చల్,అక్షిత బ్యూరో :**

తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనానికి పెద్దపెటవిస్తుంటే నిర్మాణ సంస్థ హెచ్ఎండీఏ అనుమతి పొందాలంటే 40 ఫీట్ రోడ్డు తప్పని సరిగా చూపంచాల్సి ఉంటుంది..కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పురపాలక పరిది బౌరంపేట సర్వే నంబర్ 166 లో ఓ బడా నిర్మాణ సంస్థ హెచ్ఎండీఏ వెంచర్ కు శ్రీకారం చుట్టింది, హెచ్ఎండీఏ అనుమతులు పొందాలంటే 40 ఫీట్ రోడ్డును తప్పని సరిగా చూపాల్సి ఉంటుంది, ఈ నేపథ్యంలో బండ్ల బాటను కాస్తా 40 ఫీట్ రోడ్డుగా మలిచేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేసింది, రోడ్డు ఏర్పాటు కోసం అడ్డుగా ఉన్న చెట్లను ఇష్టానుసారంగా తొలగిస్తున్నా మున్సిపల్ అధికారులు కన్నెత్తి చూడడంలేదు, చెట్లు తొలగించాలంటే మున్సిపల్ లేదా ఫారెస్ట్ అధికారుల అనుమతిని తప్పని సరి సదరు నిర్మాణ సంస్థ అధికారుల అనుమతిలేకుండా భారీ చెట్లను కూకటివేళ్ళతో తొలగిస్తుండడంతో విమర్శలు వినిపిస్తున్నాయి, మున్సిపల్ అధికారులకు తెలిసే జరుగుతుందా అంటే అక్కడ జరుగుతున్న పరిణామాలను బట్టి అవును అనకమానదు, రాష్ట్ర ప్రభుత్వ వనమహోచ్ఛవం పేరుతో పచ్చదనానికి పెద్దపీట వేస్తుండగా అధికారుల తీరుతో అభివృద్ధి పథకాలు అబాసుపాలవుతున్నాయి, ఓ బడా నిర్మాణ సంస్థ రోడ్డు నిర్మాణం కోసం యథేచ్ఛగా చెట్లు నరికివేస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంనలేదంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు, మున్సిపల్ కమీషనర్ ను మీడియా ప్రతినిధి వివరణ.. కోరగా తమకేమీ సంబంధం లేదంటూ సమాధానం దాటవేస్తుండడం పలు అనుమానాలకు తావుస్తుంది, అని వినికిడి కాసులకు కక్కుర్తి పడుతున్న అధికారులు ఓ బడా నిర్మాణ సంస్థకు పరోక్షంగా సహకరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి..



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

## ఆట



# కరుణ్ నాయర్ తన స్థానాన్ని నిలబెట్టుకోవాల్సిందే



**అక్షిత ప్రతినిధి :**

ఎనిమిదేళ్ల తర్వాత టీమిండియాలోకి తిరిగి వచ్చిన కరుణ్ నాయర్ ఇప్పటివరకు ఇంగ్లాండ్ పర్యటనలో తన బ్యాటింగ్‌తో ఆకట్టుకోలేకపోయాడు. అతనిపై అభిమానులకు చాలా అంచనాలు పెట్టుకున్నారు. కానీ కరుణ్ నాయర్ వాళ్ల ఆశల మీద నీళ్లు చల్లాడు. కరుణ్ నాయర్ ఐదు ఇన్నింగ్స్‌లలో ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేకపోయాడు. ఈ టెస్ట్ సిరీస్‌లో మొత్తం 13 సెంచరీలు నమోదయ్యాయి. అందులో శుభ్‌మన్ గిల్ ఒక డబుల్ సెంచరీ కూడా ఉంది. కానీ కరుణ్ నాయర్ బెస్ట్ స్కోరు కేవలం 40 పరుగులు మాత్రమే. ఈ టెస్ట్ సిరీస్‌లో భారత ఆటగాడు ఐదు ఇన్నింగ్స్‌లలో కేవలం 23.40 సగటుతో 117 పరుగులు మాత్రమే చేశాడు. ఈ రెండు జట్ల మధ్య జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో కరుణ్ నాయర్ ఖాతా కూడా ఓపెన్ చేయలేకపోయాడు. రెండో ఇన్నింగ్స్‌లో 20 పరుగులు చేశాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో కూడా కరుణ్ నాయర్ నుంచి పెద్ద ఇన్నింగ్స్ ఆశించారు. కానీ తను టీమిండియా అభిమానులను నిరాశపరిచాడు. టీమిండియా ఈ మ్యాచ్‌ను 336 పరుగుల తేడాతో గెలిచినప్పటికీ, నాయర్ మొదటి ఇన్నింగ్స్‌లో 31 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 26 పరుగులు మాత్రమే చేశాడు.మూడో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో అతను 40 పరుగులు చేశాడు.. ఇది ఈ సిరీస్‌లో అతని బెస్ట్ స్కోరు. కరుణ్ నాయర్‌కు వరుసగా ఛాన్సులు వస్తున్నాయి కానీ అతను వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నాడు. కరుణ్ నాయర్ టీమిండియాలోకి 8 ఏళ్ల తర్వాత రీఎంట్రీ ఇచ్చాడు. అతను టెస్ట్ క్రికెట్‌లో ట్రిపుల్ సెంచరీ కూడా సాధించాడు. అంతకుముందు ఈ భారత బ్యాట్స్‌మెన్ దేశీయ క్రికెట్‌లో చాలా బాగా రాణించాడు. అతను కర్ణాటక టీం తరఫున ఆడి భారీ పరుగులు సాధించాడు. కానీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వచ్చిన తర్వాత అతని ఫామ్ పడిపోయింది. కరుణ్ నాయర్ అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్ గణాంకాల విషయానికి వస్తే.. అతను 9 మ్యాచ్‌లలో 44.63 సగటుతో 491 పరుగులు చేశాడు. అతని బెస్ట్ స్కోరు 303 నాటౌట్. ఇంగ్లాండ్ మీద అతను 6 మ్యాచ్‌లలో 8 ఇన్నింగ్స్‌లలో 62.42 సగటుతో 437 పరుగులు చేశాడు.టీమిండియా తరఫున కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇప్పటివరకు మూడు మ్యాచ్‌లలో 120.20 స్ట్రైక్ రేట్‌తో 601 పరుగులు సాధించాడు. ఇందులో ఒక డబుల్ సెంచరీ, రెండు సెంచరీలు ఉన్నాయి. అంతేకాకుండా, రిషబ్ పంత్ కూడా అద్భుతంగా రాణించి ఇంగ్లాండ్ బౌలర్లను ఇబ్బంది పెట్టాడు. అతను రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ సిరీస్‌లో భారత ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ కూడా సెంచరీలు సాధించారు. ఈ నేపథ్యంలో కరుణ్ నాయర్ టీమిండియాలో తన స్థానాన్ని నిలబెట్టుకోవాలంటే ఈ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో పెద్ద స్కోరు చేయడం తనకు చాలా ముఖ్యం.



## మీరు అడిగి ప్రశ్న నేను మర్చిపోయా

**అక్షిత ప్రతినిధి :**

లార్డ్స్ మైదానం వేదికగా భారత్ – ఇంగ్లాండ్ మధ్య టెస్టు మ్యాచ్ ఆసక్తికరంగా సాగుతోంది. తొలి ఇన్నింగ్స్?లో ఇంగ్లాండ్ 387 పరుగులకు ఆలౌటైంది. టీమ్ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఈ ఇన్నింగ్స్?లో రఫ్ఫాడించాడు. ఏకంగా ఐదు వికెట్లు నేలకూల్చి ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. ఇక రెండో రోజు అనంతరం బుమ్రా ప్రెస్ కాన్ఫరెన్స్?లో పాల్గొన్నాడు.రెండో రోజు ఆట ముగిసిన తర్వాత టీమ్ఇండియా తరపున బుమ్రా ప్రెస్ కాన్ఫరెన్స్?కు హాజరయ్యాడు.అయితే భద్రతా కారణాల దృష్ట్యా జర్నలిస్టుల ఫోన్లు అక్కడే టేబుల్?పై ఉంచుతారు. ఇక బుమ్రా మీడియాతో క్వాశ్చన్ అండ్ అన్సర్ సెషన్?లో పాల్గొన్నాడు. అయితే మీడియాకు సమాధానం చెబుతున్న టైమ్?లో సడెన్?గా ఓ రిపోర్టర్ ఫోన్ రింగ్ అయ్యింది.వెంటనే బుమ్రా ఓ ఫోన్ వైపునకు చూస్తూ 'ఎవరి భార్యో ఫోన్ చేస్తోంది. కానీ నేను ఈ ఫోన్ ఎత్తను' అని సరదాగా అన్నాడు. దీని తర్వాత బుమ్రా ప్రెస్ కాన్ఫరెన్స్?లో అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాలనుకున్నాడు. కానీ 'మీరు అడిగి ప్రశ్న నేను మర్చిపోయా, మీరు ఏమి అడిగారు' అని నవ్వుతూ అన్నాడు. దీంతో సీరియస్? ప్రెస్ కాన్ఫరెన్స్ కాస్త ఒక్కసారిగా ఫన్నీగా మారిపోయింది. అక్కడున్న రిపోర్టర్లు నవ్వుకున్నారు.కాగా, తొలి రోజు ఒకే వికెట్ దక్కించుకున్న బుమ్రా, రెండో రోజు ప్రమాదకరంగా మారాడు. ఇన్నింగ్స్ ప్రారంభంలోనే రెండు కీలక వికెట్లు స్టోక్స్, రూట్?ను పెవిలియన్?కు పంపి టీమ్ఇండియాను గేమ్?లోకి తీసుకొచ్చాడు. కాసేపటికే డేంజరస్ హ్యారీ బ్రూక్ (11)ను సూపర్ బంతితో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఇక లంచ్ తర్వాత ఆర్చన్?ను పెవిలియన్ చేర్చి ఐదో వికెట్ ఖాతాలో వేసుకున్నాడు.భారత్ బ్యాటింగ్ ప్రారంభించింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ మొదటి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 145 పరుగులు చేసింది. క్రీజులో కేఎల్ రాహుల్ 53 పరుగులతో, రిషబ్ పంత్ 19 పరుగులతో బ్యాటింగ్ చేస్తున్నారు.అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్?లో 387 పరుగులకు కుప్పకూలింది. సీనియర్ బ్యాటర్ రూట్ (104 పరుగులు) సెంచరీ సాధించాడు. బ్రెండన్ కార్స్ (56) జెమీ స్మిత్ (51) హాఫ్ సెంచరీలతో ఆకట్టుకున్నారు. టీమ్ఇండియాలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా అదరగొట్టాడు. ఐదు వికెట్లతో ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. నితీశ్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్ తలో 2, రవీంద్ర జడేజా 1 వికెట్ పడగొట్టారు.

# అమ్మకానికి ఎల్ఐసీ

## ఇప్పటికే ఐపీవో కోసం 3.5% వాటా విక్రయం

### తాజాగా రూ.21వేల కోట్ల నిధుల సమీకరణకు కేంద్రం కసరత్తు

**న్యూఢిల్లీ అక్షిత ప్రతినిధి :**

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాల విక్రయంపై మళ్లీ మోదీ సర్కారు దూకుడును ప్రదర్శిస్తున్నది. ఈ క్రమంలోనే జీవిత బీమా రంగ కంపెనీ ఎల్ఐసీపై కన్నేసింది. దీంతో ఆ పనిని చక్కబెట్టేందుకు పెట్టుబడుల ఉపసంహరణ శాఖ వర్గాలు రంగంలోకి దిగాయి. ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా ఎల్ఐసీలో వాటాను అమ్మేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చాయని, తదుపరి చర్యలపై ఇప్పుడే చర్చలు మొదలయ్యాయని సంబంధిత అధికారులు చెప్తున్నారు. మార్కెట్ పరిస్థితులనుబట్టి ఓ నిర్ణయానికి వచ్చే వీలుందని, అలాగే ఎంత వాటాను అమ్మేయాలి, ఏ ధరకు విక్రయించాలి, ఎప్పుడు పబ్లిక్ ఇష్యుకు రావాలన్నది త్వరలోనే తెలియవచ్చని వారు పేర్కొంటున్నారు. ఇక ఇప్పటికే లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ)లో 3.5 శాతం వాటాను అమ్మేసి దేశీయ స్టాక్ మార్కెట్ల ట్రేడింగ్‌లోకి వెళ్లిన విషయం తెలిసిందే. 2022 మే నెలలో ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) ద్వారా జరిగిన ఈ వాటాల అమ్మకంతో దాదాపు రూ.21,000 కోట్ల నిధులను ఖజానాకు కేంద్రం తరలించింది. రూ.902–949 ధరల శ్రేణిలో వచ్చిన ఆ పబ్లిక్ ఇష్యూకు మదుపరుల నుంచి విశేష స్పందన లభించిన సంగతీ విదితమే. కాగా, ఎల్ఐసీలో ఇంకా కేంద్ర ప్రభుత్వానికి 96.5 శాతం వాటా ఉన్నది.

## అక్టోబర్‌కల్లా ఐడీబీఐ బ్యాంక్‌లో..

ఐడీబీఐ బ్యాంక్‌లో వ్యూహాత్మక వాటా విక్రయం ఈ ఏడాది అక్టోబర్‌కల్లా పూర్తవుతుందన్న ఆశాభావాన్ని అధికార వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. వాటా కొనుగోలు ఒప్పందంపై ప్రభుత్వం చర్చించిందని, ఆసక్తిగల కొనుగోలుదారులు తమ బిడ్లను దాఖలు చేసేందుకు మార్గం సుగమమవుతున్నదని ఓ అధికారి అంటున్నారు. అయితే మూడేండ్లుగా ఐడీబీఐ బ్యాంక్ ప్రైవేటీకరణ ప్రక్రియ కొనసాగుతున్నది. ప్రస్తుతం బ్యాంక్‌లో కేంద్ర ప్రభుత్వానికి 30.48 శాతం వాటా, ఎల్ఐసీకి 30.24 శాతం వాటాలున్నాయి. దీంతో తమకున్న మొత్తం 60.72 శాతం వాటాను అమ్మేసి బ్యాంక్‌ను ప్రైవేట్‌పరం చేయడానికి 2022 అక్టోబర్‌లోనే ఆసక్తిగల ఇన్వెస్టర్లు ముందుకు రావాలంటూ ఎల్ఐసీతో కలిసి కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించింది. ఈ క్రమంలో 2023 జనవరిలో పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ శాఖ (దీపం) కొన్ని బిడ్లను అందుకున్నది. అయినా ఫలితం లేకపోయింది. నిజానికి హోం మినిస్ట్రీ, ఆర్బీఐ నుంచి కావాల్సిన అనుమతులున్నా అడుగు మాత్రం ముందుకు పడటం లేదు. ఈ నేపథ్యంలో మరోసారి ప్రయత్నాలను కేంద్ర ముమ్మరం చేస్తున్నది. బీఎస్ఈలో కంపెనీ షేర్ విలువ రూ.99.85 వద్ద, ఎన్ఎస్ఈలో రూ.99.83 వద్ద ముగిసింది.

## పెరిగిన ప్రీమియం ఆదాయం

గత నెల వ్యక్తిగత బీమా ప్రీమియంలకు సంబంధించిన ఆదాయంలో ఎల్ఐసీ 14.60 శాతం వృద్ధిని చూసింది. ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలతో పోల్చితే ఇది 12.12 శాతం అధికమని గురువారం లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ విడుదల చేసిన గణాంకాలు చెప్తున్నాయి. జూన్‌లో ఎల్ఐసీ రూ.5,313 కోట్ల వ్యక్తిగత బీమా ప్రీమియంలను వసూలు చేసింది. అయితే ఇదే సమయంలో 25 ప్రైవేట్ రంగ బీమా సంస్థలు కలిసి వసూలు చేసిన మొత్తం రూ.8,408 కోట్లుగా ఉన్నది. ఇది దేశీయ బీమా పరిశ్రమలో ఎల్ఐసీ ఆధిపత్యానికి అద్దం పడుతున్నది.

ఇక జూన్‌లో ఎల్ఐసీ జారీ చేసిన మొత్తం పాలసీల సంఖ్య 12.49 లక్షలు. అయితే నిరుడు ఇదే నెలలో 14.65 లక్షలుగా ఉన్నాయి. వీటిలో ఈసారి వ్యక్తిగత బీమా పాలసీలు 12.48 లక్షలుగా, గ్రూప్ పాలసీలు 1,290గా ఉన్నాయి. పోయినసారి ఇవి వరుసగా 14.62 లక్షలుగా, 2,827గా ఉన్నాయి. జూన్‌లో గత ఏడాదితో చూస్తే గ్రూప్ పాలసీల ప్రీమియం ఆదాయం కూడా 7 శాతం తగ్గి రూ.22,087 కోట్లుగా నమోదైంది. ప్రైవేట్ రంగ సంస్థలదీ 19 శాతం పడిపోయి రూ.5,315 కోట్లుగా ఉన్నది. జూన్‌లో ఎల్ఐసీ మొత్తం ప్రీమియం ఆదాయం 3.43 శాతం క్షీణించి రూ.27,395 కోట్లు ఉంటే, ప్రైవేట్ రంగ సంస్థలది 2.45 శాతం పతనమై రూ.13,722 కోట్లకు పరిమితమైంది.

## మరో 6.5 శాతం?

ఈసారి ఎల్ఐసీలో కనీసం 6.5 శాతానికి తగ్గకుండా వాటాలను అమ్మేయాలని మోదీ సర్కారు యోచిస్తున్నది. దీంతో మార్కెట్‌లో ఇప్పుడున్న షేర్ ధరల ప్రకారం ఎంతలేదన్నా రూ.40,000 కోట్లపైనే నిధులు ఖజానాకు తరలివచ్చే వీలున్నదని చెప్పవచ్చు. కాగా, 2027 మే 16 నాటికి ప్రభుత్వ రంగ జీవిత బీమా కంపెనీల్లో పబ్లిక్ షేర్‌హోల్డింగ్ 10 శాతమైనా ఉండాలన్న నిబంధన ఉన్నది. దాన్ని ఎల్ఐసీ చేరుకోవాలంటే మరో 6.5 శాతం వాటాను తప్పక అమ్మేయాల్సిందే. అయితే ఒకేసారి ఆ వాటాను అమ్మేస్తుందా? లేక రెండు, అంతకన్నా ఎక్కువసార్లు పబ్లిక్ ఇష్యూలకు వెళ్లి సొమ్ము చేసుకుంటుందా? అన్నది తెలియాల్సి ఉంది. ఇక ఎల్ఐసీ ప్రస్తుత మార్కెట్ విలువ రూ.5.85 లక్షల కోట్లు. గురువారం బీఎస్ఈలో రూ.926. 85 వద్ద, ఎన్ఎస్ఈలో రూ.926.90 వద్ద ముగిసింది. వారం ముగింపుతో చూస్తే 2 శాతానికిపైగా నష్టపోయింది.




www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

# ఫారెక్స్ నిల్వలు డౌన్

**ముంబై,**

విదేశీ మారకం నిల్వలు కరిగిపోయాయి. ఈ నెల 4తో ముగిసిన వారంతానికిగాను ఫారెక్స్ రిజర్వులు 3.049 బిలియన్ డాలర్లు తరిగిపోయి 699.736 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని రిజర్వుబ్యాంక్ తాజాగా వెల్లడించింది. మరోవైపు, గతవారంతానికిగాను విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తులు విలువ 3.537 బిలియన్ డాలర్లు తగ్గి 591.287 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అలాగే పసిడి రిజర్వులు 342 మిలియన్ డాలర్లు ఎగబాకి 84.846 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.



# కోలీవింగ్ హాస్టల్స్ పై చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం ఏసిపి కేవీపీ రాజుకి బీజేపీ , బీజేవైఎం నేతల ఫిర్యాదు

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతిదీ:**



ఇబ్రహీంపట్నం మండలం ఆదిభట్ల పరిధిలో గల హాస్టల్స్ లో విష సంస్కృతిని ప్రోత్సహించే లాగా కోలీవింగ్ పద్ధతి పెట్టడం వలన ఆదిభట్ల ,ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలు, యువత చెడిపోయే అవకాశం ఉందని, అలాంటి హాస్టల్స్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఏసిపి కేవీపీ రాజుకి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్, బీజేపీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు గోదల శేఖర్ రెడ్ , రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆడెపు రాఘవేంద్ర గ , బీజేవైఎం ఆదిభట్ల అధ్యక్షులు వినయ్, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బీరప్ప , బీజేవైఎం జిల్లా కార్యదర్శి విజయ్ రజక్, బీజేవైఎం జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ శశిధర్ రెడ్డి,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మోజర్లలో ఉద్యాన విద్యార్థుల స్వచ్ఛత కార్యక్రమం.

**వనపర్తి,అక్షిత ప్రతినిధి:**



పెద్దమందడి మండలంలోని మోజర్ల గ్రామంలో జాతీయ సేవా పథకం (యూనిట్-2) ప్రత్యేక శిబిరంలో ఉద్యాన కళాశాల విద్యార్థులు గ్రామ శుభ్రతపై చర్యలు చేపట్టారు. వీధులు ఊడ్చి, రోడ్లపై పెరిగిన వయ్యారి భామ మొక్కలనుమ్ తొలగించారు. పచ్చదనం, పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.గ్రామంలోని మన్యం, జైపాల్ రెడ్డి ఇంటి వద్ద కూరగాయల విత్తనాల ప్రదర్శన జరిగింది. 10 మంది రైతులకు కిచెన్ గార్డెన్ కిట్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ ఇన్చార్జ్ కె. భాస్కర్ మాట్లాడుతూ %-% ముందుగానే వయ్యారి భామ మొక్కలు తొలగిస్తే ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని, ప్రతి ఇంట్లో కూరగాయలు సాగుచేస్తే ఖర్చు తగ్గి ఆరోగ్యం మెరుగవుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో 26 మంది విద్యార్థులు, గ్రామస్తులు గట్టు కృష్ణయ్య, గట్టు రాజు, జె. మన్యం, ఎ. రాములు, పెద్ద సత్యా రెడ్డి, గొల్ల రాములు పాల్గొన్నారు.

# సిపిఐ నేత నారాయణరావు మృతికి సంతాపం



**మిర్యాలగూడ, జూలై 12 అక్షిత ప్రతినిధి :**

సిపిఐ నాయకులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు ఉమ్మడి నల్లగొండ జిల్లా సిపిఐ మాజీ కార్యదర్శి దొడ్డ నారాయణరావు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నల్లగొండ జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు సూర్యాపేట జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు నల్లగొండ జిల్లా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, సూర్యాపేట జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్డ వెంకటయ్య, జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు నివాళులర్పించారు? సంతాపం తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్, ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం


**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**




కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం లో భాగంగా క్యాబినెట్ లో స్థానిక సంస్థల ఎన్నికలలో బిసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ తుర్కయంజాల్ కూడలిలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పాలాభిషేకం చేసిన స్థానిక నాయకులు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టిఫిసిసి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి బీసీలందరు రుణపడి ఉంటారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో 27 శాతం ఉన్న రిజర్వేషన్ను కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టో లో పెట్టినటువంటి కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఇచ్చినమాటకు కట్టుబడి, సామాజిక న్యాయం కోసం కృషి చేసిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కి, బీసీ రిజర్వేషన్ల అంశానికి ముందడుగువేసి అందరిని తట్టి లేపిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి లకు, మంత్రి వర్గ బృందానికి ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్ మాజీ జెడ్పిటిసి సభ్యులు బింగి దాస్ గౌడ్, గడ్డాన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ చారి, నాయకులు దాసరి సుధాకర్ రెడ్డి, కుంట గోపాల్ రెడ్డి, పూజారి శంకరయ్య గౌడ్, గుడ్ల అర్జున్, ఎల్మెటి వెంకట్ రెడ్డి, శ్యామల, ఎరుకలి రవి,శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోమురవెల్లి మల్లన్న స్వామిని,కొండ పోచమ్మ దేవాలయాన్ని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ జనగామ జిల్లా చిలువేరు అభి గౌడ్

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**





మాజీ ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు ప్రస్తుత జనగామ జిల్లా ఆర్.టి.ఏ మెంబర్ చిలువేరు అభి గౌడ్ చేరియల్ లోని కోమరవెల్లి మల్లన్న స్వామిని ,కొండ పోచమ్మ దేవాలయాలను దర్శించుకొని జిల్లా మరియు రాష్ట్ర సుఖసంతోషాలతో ఉండాలని మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ఇలానే ఉండాలని కోరుకున్నాం అన్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులతోతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పార్టీ కోసం కష్ట పడ్డ వారిని గుర్తించి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్ర బి.సి కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మీ ప్రోత్సాహంతో రాష్ట్ర రవాణా మరియు బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దీవేనాలతో మరియు నా జిల్లా నాయకుల సహకారంతో నాకు ఈ పదవి రావడం చాలా గర్వంగా ఉందన్నారు.

# బీసీ హాస్టళ్లకు పక్కా భవనాలు

## మంత్రి పొన్నం ప్రభాకర్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**








అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న బీసీ సంక్షేమ వసతిగృహాలు, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలకు స్థల సేకరణ చేస్తే భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ హాస్టల్ల భవనాల నిర్మాణానికి జిల్లాల వారీగా స్థల సేకరణ చేసి ప్రతిపాదనలు పంపించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నల్గొండ జిల్లాలో 32 బి సి సంక్షేమ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ వసతి గృహాలు ఉండగా సుమారు 30 అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయని, వీటన్నిటికి పక్కా భవనాలు నిర్మించేందుకు వెంటనే స్థలాలు చూసి ప్రతిపాదనలు పంపించాలన్నారు.కులవృత్తులను కాపాడటంలో భాగంగా ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల ఈత చెట్లు, 5 లక్షల తాటి చెట్లను నాటడం లక్ష్యంగా పెట్టుకున్నామని, అలాగే కాటమయ్య రక్షణ కిట్లను ఉమ్మడి నల్గొండ జిల్లాలో వీలైనంత ఎక్కువ మందికి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని , ఉమ్మడి నల్గొండ జిల్లాకు మరో 10 వేల రక్షణ కిట్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రహదారి భద్రతలో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇదివరకే నల్గొండ దృష్టి పేరుపై మంచి కార్యక్రమాలు నిర్వహించారని, వీటిని వీటిని కొనసాగిస్తూ, అన్ని పాఠశాలలు ,కళాశాలల్లో రోడ్డు భద్రత క్లబ్బులను ఏర్పాటు చేయాలని, జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి విద్యార్థుల్లో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కింద 195 కోట్ల మంది మహిళలు 6500 కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణం చేశారని తెలిపారు.ఆర్టీసీలో 3035 కొత్త ఉద్యోగాలు ఇచ్చామని, హైదరాబాదులో కాలుష్యం తగ్గించేందుకుగాను ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతున్నామని, త్వరలోనే 2,800 బస్సులు హైదరాబాద్లో తిరిగే ఏర్పాటు చేస్తున్నామని, నల్గొండ జిల్లాకు 77 ఈవి బస్సులను మంజూరు చేయగా, శనివారం సుమారు 40 బస్సులను ప్రారంభించడం జరిగిందని, మంత్రి వెల్లడించారు. నిజాం కాలం నాటి నార్కెట్పల్లి బస్ డిపోను దత్తత తీసుకొని డిపోకు పూర్వ వైభవం తీసుకొస్తామని, వారం, పది రోజుల్లో రూటింగ్ ను సెట్ చేస్తామని, నార్కెట్పల్లి డిపోలో బస్సులను మూడింతలు పెంచి వారసత్వ సంపాదన కాపాడుతామని హామీ ఇచ్చారు. రానున్న కాలంలో పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ లో ఎలక్ట్రిక్ వాహనాల పద్ధతిని అమలు చేయనున్నమని, అలాగే ఎలక్ట్రిక్ వాహనాలు కొన్నవారికి ఎలాంటి రిజిస్ట్రేషన్ లేదని చెప్పారు. రోడ్డు భద్రతలో భాగంగా ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే శాశ్వతంగా డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే నిర్ణయం తీసుకొనున్నామని, ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ లు చేయనున్నామని చెప్పారు. జిల్లా అటవీశాఖ, డిఆర్డిఓ, బీసీ సంక్షేమ శాఖలు సంయుక్తంగా ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఈత, తాటివనాలను పెంచాలని తెలిపారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నల్గొండ, మిర్యాలగూడ, నార్కెట్పల్లి బస్సులను పెంచాలని, బీసీ సంక్షేమ హాస్టల్లు, భవనాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, నకిరేకల్ బస్ డిపోను పటిష్టం చేయాలని కోరారు.రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా అమలు చేసేలా చూడాలని, ముఖ్యంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు వేగం కన్నా ప్రాణముఖ్యం అనే నినాదాలను ప్రతి వాహనం వెనుక తప్పనిసరిగా రాయించాలని ,డ్రైవింగ్ లైసెన్సులను ఇచ్చే సమయంలో కఠినంగా ఉండాలని ,తప్పనిసరిగా వ్యక్తులు లేకుండా లైసెన్స్ ఇవ్వవద్దని, దండు మల్కాపూర్ లోని ఫిట్నెస్ సెంటర్ ను ఉపయోగంలోకి తీసుకురావాలని, మన ఊరు- మనబడి కింద చేపట్టిన పాఠశాల ,సంక్షేమ వసతి గృహాలను పూర్తిచేసి వినియోగం లోకి తేవాలని, అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల పనులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ బీసీ సంక్షేమ హాస్టల్ భవనాలు, ప్రభుత్వ భవనాలను ఇవ్వాలని, దీనివలన అద్దె బాధ తప్పుతుందని అన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కొందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ డిగ్రీ కళాశాల భవనంమార్చాలని, బీసీ సంక్షేమ హాస్టల్ కు మరమ్మతులు చేయించాలని, తన నియోజకవర్గంలోని కొన్ని రూట్ లకు కొత్త బస్సులను మంజూరు చేయాలని కోరారు.మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో పాత రోడ్లలోని పలు బస్సులను రద్దు చేయడం జరిగిందని,వాటన్నిటిని పునరుద్ధరించాలని, మిర్యాలగూడలోని బీసీ సంక్షేమ హాస్టల్ ను మార్చాలని కోరారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ నకిర్ కల్ నియోజకవర్గం బస్సులుపెంచాలని, ముంబై బస్సును పునరుద్ధరించాలని, అలాగే చిట్యాల బస్సు పునరుద్ధరించాలని, కేతేపల్లి మండలం మూసి గురుకుల పాఠశాల భవన నిర్మాణాన్ని పూర్తిచేయాలని కోరారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ రవాణా, బీసీ సంక్షేమ వసతి గృహాల విషయంలో జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ జిల్లాలో ఆరు రాష్ట్ర రహదారులు, ఒక జాతీయ రహదారి ఉందని, రహదారి భద్రతలో భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించామని, మారముల ప్రాంతాలకు ప్రత్యేక రూట్లను ఏర్పాటు చేయనున్నామని, ఈ సంవత్సరం ఈత ప్లాంటేషన్ పై ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తున్నామని, కొన్ని హాస్టళ్లు 80% పూర్తయ్యాయని, నిధులు లేమివల్ల ఆగిపోయాయని, వాటికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ బస్సుల నిర్వహణ ,కాటమయ్య రక్షణ కిట్లు ,బీసీ సంక్షేమ వసతి గృహాలు, మహాత్మ జ్యోతిబా పాఠశాలల పై వివరించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ రహదారి భద్రతపై తెలియజేయగా, జిల్లా ట్రాన్స్పోర్ట్ ఉప కమిషనర్ వాణి తమ శాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలను తెలియజేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రవాణా శాఖ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్, జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్, తదితరులు ఈ సందర్భంగా మంత్రులు గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కీట్లను పంపిణీ చేశారు. అంతకువ ఎందు మంత్రులు, శాసనమండలి చైర్మన్, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ కార్యాలయావరణంలో వనమహోత్సవం కింద మొక్కలను నాటారు.

# భర్తను హతమార్చిన భార్య

## 24 గంటల్లో కేసు ఛేదించిన పోలీసులు

**వనపర్తి,అక్షిత ప్రతినిధి:**



మద్దిగట్ల గ్రామంలో తాగొచ్చి వేధింపులకు గురి చేస్తున్న భర్తను భార్యే హతమార్చిన దారుణ ఘటన చోటు చేసుకుంది. పెద్దమందడి మండలంలోని మద్దిగట్లకు చెందిన మనిగిల్ల కోటయ్య (55) అనారోగ్యంతో మృతి చెందాడన్న అనుమానంతో ప్రారంభమైన ఈ కేసును పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు.కోటయ్యకు భార్య అలివేలమ్మతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. కోటయ్య రోజూ అమ్మపల్లికి వెళ్లి పశువులు కాసి, రాత్రికి మద్దిగట్లకు తిరిగి వచ్చేవాడు. గత నాలుగు రోజులుగా మద్యం తాగి ఇంట్లో భార్యతో డబ్బుల విషయంలో తరచూ గొడవ పడుతున్నాడు. గురువారం రాత్రి మరోసారి గొడవ జరిగిన సమయంలో భార్య అలివేలమ్మ కోపంతో కోటయ్యను గోడకు తాకినట్టు గుద్దగా, రెండు చెవుల నుంచి రక్తం వచ్చింది. వెంటనే కట్టెతో దాడి చేసింది. అనంతరం రక్తపు మరకలను శుభ్రం చేసి, ప్రమాదవశాత్తూ చనిపోయినట్టు అనిపించేలా ప్రయత్నించింది. కట్టెను ఇంటి ముందున్న కొట్టంలో దాచింది.కోటయ్య చిన్న కుమారుడు రమేష్, తండ్రిని రక్తపు మడుగులో చూసి బంధువులకు, మేనత్త రాములమ్మకు సమాచారం ఇచ్చాడు. గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించగా, పెద్దమందడి ఎస్ఐ ఈ. శివకుమార్ యాదవ్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. కుటుంబ సభ్యుల ప్రశ్నలకు తట్టుకోలేక అలివేలమ్మ నేరం ఒప్పుకుంది.కోటయ్య చెల్లి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా శుక్రవారం విచారణ జరిపిన పోలీసులు, అలివేలమ్మను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. మృతదేహాన్ని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు ఛేదనలో కీలకంగా వ్యవహరించిన ఎస్ఐ ఈ. శివకుమార్ యాదవ్ను సీఐ రాంబాబు అభినందించారు.

# పిడుగుపాటుకు పాడి ఆవు మృతి....



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

పిడుగు పాటుకు గురై ఓ పాడి ఆవు మృతి చెందిన సంఘటన నంగునూరు మండల పరిధిలో అక్కెనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు నాగారపు కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి రోజు మాదిరిగానే వ్యవసాయ భావి వద్ద ఆవు షెడ్డులో కట్టేసి వచ్చాడు. ఉదయం వెళ్లి చూసేసరికి ఆవు మృతి చెంది ఉందని తెలిపారు. శనివారం రాత్రి పిడుగుపాటు గురై ఆవు మృతి చెందిందని భాధితుడు కృష్ణ తెలిపారు. ఆవు విలువ సుమారు రూ.60 వేల వరకు ఉంటుందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు.

# డాక్టరేట్ పొందిన ఉపాధ్యాయుడు కిషన్ కు ఘనంగా సన్మానం

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పెద్దమ్మ గడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర)లో స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్)గా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పొన్న కిషన్కు కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ లభించింది. వివరాల్లోకి వెళితే, హన్మకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయంలో జూలై 7, 2025న వైభవంగా జరిగిన 23వ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా పొన్న కిషన్ తన పిహెచ్.డి పట్టాను అందుకున్నారు. శారీరక విద్య (ఫిజికల్ ఎడ్యుకేషన్) రంగంలో ఆయన చేసిన విశేష పరిశోధనకు విశ్వవిద్యాలయం ఆయనకు ఈ గౌరవ డాక్టరేట్ను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా చేర్యాల పాఠశాల పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఒక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే, ఉన్నత విద్యపై ఆసక్తితో పరిశోధన పూర్తి చేసి పిహెచ్.డి సాధించడం ఎందరికో ఆదర్శమని పలువురు కొనియాడారు. అనంతరం పెద్దమ్మ గడ్డ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. నాగమణి, తోటి ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థులు మరియు బంధుమిత్రులు పొన్న కిషన్ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 % రిజర్వేషన్ కల్పించినందుకు బీసీ నాయకుల సంబరాలు

## అడ్డ గూడూరులో రేవంత్ రెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో అడ్డ గూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు నాగులపల్లి రమేష్ ఆధ్వర్యంలో వర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ .. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మందుల సూర్య కిరణ్,సింగిల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి,పూలపల్లి సోమిరెడ్డి,బొమ్మగాని లక్ష్మయ్య, పాశం సత్యనారాయణ,కడారి రమేష్, చిత్తలూరు సోమన్న, రాచకొండ రమేష్,బాలెంల విద్యాసాగర్, ఇటికాల చిరంజీవి,వల్లంబట్ల రవీందర్,చిత్తలూరు సోమన్న, బాలెంల సైదులు,బైరెడ్డి సందీప్ రెడ్డి, కత్తుల రమేష్, పూర్ణచందర్, పూలపెల్లి రాజశేఖర్ రెడ్డి, పాక సింహాద్రి, బండి వెంకటేష్, గడ్డం సోమన్న, పయ్యావుల సాయికుమార్, జోగు మధు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



## అమెరికాలో.. వింటారా సరదాగా


ఓవైపు అగ్ర హీరోలతో భారీ చిత్రాలను నిర్మిస్తూనే..మరోవైపు విభిన్న కథాంశాలతో కంటెంట్ ప్రధానమైన సినిమాలతో ముందుకొస్తున్నది ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్. అదే కోవలో ఈ సంస్థ నుంచి వస్తున్న మరో చిత్రం 'విసా–వింటారా సరదాగా'. అశోక్ గల్లా, శ్రీగౌరీప్రియ, రాహుల్ విజయ్, శివాత్మిక రాజశేఖర్ ప్రధాన పాత్రధారులు. ఉద్భవ్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. శుక్రవారం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'అమెరికా నేపథ్యంలో సాగే కథ ఇది. అక్కడి భారతీయ విద్యార్థుల జీవితాలను ఆవిష్కరిస్తుంది. స్నేహం, ప్రేమ, సందిగ్ధతలు, సాంస్కృతికపరమైన మార్పులను హృద్యంగా ఆవిష్కరిస్తూ వినోదప్రధానంగా సాగుతుంది. నేడు టీజర్‌ను విడుదల చేయబోతున్నాం' అని చిత్రబృందం పేర్కొంది.





## లక్ష్య సాధనలో 'జూనియర్'

'జూనియర్' చిత్రంతో హీరోగా పరిచయమవుతున్నాడు కిరీటి రెడ్డి. ఆయనకు జోడీగా శ్రీలీల నటిస్తున్నది. రాధాకృష్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 18న ప్రేక్షకుల ముందుకురానుంది. శుక్రవారం అగ్ర దర్శకుడు రాజమౌళి ట్రైలర్‌ను విడుదల చేశారు. హీరో అభిని తల్లిదండ్రులు గారాబంగా పెంచుతారు. కాలేజీలో అతను స్ఫూర్తిని ప్రేమిస్తాడు. అప్పటి వరకు హాయిగా సాగిన అభి జీవితం ఒక్కసారిగా మలుపులు తీసుకుంటుంది. తన తండ్రి ఊరిలో ఓ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత అభిపై పడుతుంది. ఈ క్రమంలో ఏం జరిగిందనే సంఘటనలతో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. అభి పాత్రలో కిరీటి రెడ్డి పరిణితితో కూడిన నటనను కనబరిచాడు. యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్, రొమాన్స్, ఎమోషన్స్‌తో ట్రైలర్ ఆకట్టుకుంది. శ్రీలీల, జెనీలియా, డాక్టర్ రవిచంద్ర తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సెంథిల్ కుమార్, సంగీతం: దేవిశ్రీప్రసాద్, నిర్మాత: రజనీ కొర్రపాటి, రచన–దర్శకత్వం: రాధాకృష్ణ.



## మాస్ మహారాజతో మ్యాడ్ డైరెక్టర్?

రవితేజ 'మాస్ జాతర' సినిమా వచ్చే నెల 27న విడుదల కానుంది. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటైర్టైన్మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య కలిసి నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఇదిలావుంటే.. ఈ సినిమా విడుదల కాకముందే ఇదే సంస్థ రవితేజతో మరో సినిమా చేసేందుకు రెడీ అయ్యిందని విశ్వసనీయ సమాచారం. 'మ్యాడ్' ఫ్రాంచైజీతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న కల్యాణ్ శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తారట. ఇటీవలే ఈ కథను రవితేజ, నాగవంశీలకు దర్శకుడు కల్యాణ్ శంకర్ వినిపించారని, ఫాంటసీ కామెడీ నేపథ్యంలో తయారైన ఈ కథ విని రవితేజ, నాగవంశీ ఫుల్‌గా ఇంప్రెస్ అయ్యారని ఫిల్మ్ వర్గాల భోగట్టా. 'మాస్ జాతర' తర్వాత కిశోర్ తిరుమల సినిమా చేస్తారు రవితేజ. ఆ సినిమా అవ్వగానే కల్యాణ్ శంకర్ సినిమా ఉంటుందని తెలుస్తున్నది.

## గ్రాఫిక్స్ విషయంలో మెగాస్టార్ సంతృప్తి

2023 అక్టోబర్లో ఆకాశమంత అంచనాలతో చిరంజీవి 'విశ్వంభర' సినిమా షూటింగ్ మొదలైంది. 'జగదేకవీరుడు– అతిలోకసుందరి' స్థాయిలో సినిమా ఉంటుందని మేకర్స్ కూడా నమ్మకం వెలిబుచ్చారు. ఈ ఏడాది జనవరిలోనే సినిమాను విడుదల చేయనున్నట్టు గతంలో ప్రకటించారు. కానీ అది జరగలేదు. ప్రమోషన్లో భాగంగా విడుదల చేసిన టీజర్‌లో సీజీ వర్క్ పేలవంగా ఉందని విమర్శలు రావడంతో 'విశ్వంభర'కు కష్టాలు మొదలయ్యాయి. ఎందుకంటే కథ రీత్యా 'విశ్వంభర'లో సీజీ వర్క్ చాలా ప్రధానం.





## రామ్, భాగ్యశ్రీల ప్రేమ కహాని

హీరో రామ్ పోతినేని కథానాయకుడిగా రూపొందుతున్న కమర్షియల్ ఎంటైర్టైనర్ 'ఆంధ్రాకింగ్ తాలూకా'. మహేశ్‌బాబు.పి దర్శకుడు. ప్రతిష్టాత్మక మైత్రీమూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. ఇటీవలే రాజమండ్రి షెడ్యూల్‌ని పూర్తి చేసుకోగా, శుక్రవారం నుంచి హైదరాబాద్‌లో తాజా షెడ్యూల్‌ని మేకర్స్ స్టార్ట్ చేశారు. నెలరోజుల పాటు జరిగే ఈ భారీ షెడ్యూల్‌లో రామ్, భాగ్యశ్రీబోర్సేపై ప్రేమ సన్నివేశాలను నైట్ బ్యాక్‌డ్రాప్‌లో చిత్రీకరిస్తున్నారు.ఈ నైట్ షెడ్యూల్ పదిరోజుల పాటు జరుగుతుందని మేకర్స్ చెబుతున్నారు. ఆ తర్వాత ట్కక్లైమాక్స్, కీలక సన్నివేశాలను 20రోజుల పాటు డే టైమ్‌కి షూటింగ్ షిఫ్ట్ అవుతుందని, ఈ చివరి షెడ్యూల్‌తో సినిమా పూర్తవుతుందని మేకర్స్ తెలిపారు. కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రంలో రావు రమేశ్, మురళీశర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేశ్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: సిద్ధార్థ నుని, సంగీతం: వివేక్, మెర్విన్.

## సార్ మేడమ్ దాంపత్యంలో..

దక్షిణాదిలో విలక్షణ నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు విజయ్ సేతుపతి. ఇక నిత్యామీనన్ అభినయ ప్రతిభ గురించి అందరికి తెలిసిందే. వీరిద్దరూ కలిసి నటిస్తున్న ఫ్యామిలీ డ్రామాకు 'సార్ మేడమ్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సినిమాకు పాండిరాజ్ దర్శకుడు. ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకురానుంది. శుక్రవారం టీజర్‌ను విడుదల చేశారు. భార్యభర్తల మధ్య వచ్చే అలకలు, సరదా సంఘటనలు, అనుకోని గొడవల నేపథ్యంలో టీజర్ ఆసక్తికరంగా సాగింది. సంభాషణలు ఆకట్టుకునేలా ఉన్నాయి. టీజర్ చివరలో విజయ్ సేతుపతి గన్ పట్టుకొని కనిపించడం కథలోని యాక్షన్ ఎలిమెంట్‌పై ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేసింది. యోగిబాబు, ఆర్కే సురేష్, చెంబన్ వినోద్ జోస్, శర్వణన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సంతోష్ నారాయణన్, నిర్మాతలు: సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్, దర్శకత్వం: పాండిరాజ్.



# నేడు ఉజ్జయిని మహంకాళి బోనాలు

### భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

### నేడు పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం రేవంత్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో బోనాల జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. ఇప్పటికే గోల్కొండ బోనాలు ముగియగా సికింద్రాబాద్ లష్కర్ బోనాల జాతర నిర్వహించేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు- పూర్తి చేశారు. ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిన మహంకాళి బోనాలు జరగనున్నాయి. ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. లక్షలాదిమంది భక్తులు తరలి వచ్చే అవకాశంతో అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తోంది ప్రభుత్వం. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటోంది. ఆదివారం మహంకాళి బోనాలకు ఉదయం 4.10 బ్రహ్మ ముహూర్తంలో అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుగుతాయి. ఆలయ ధర్మకర్త కుటుంబం నుంచి అమ్మవారికి తొలి బోనం సమర్పించనున్నారు. సోమవారం రోజు రంగం భవిష్యవాణితో పాటు- అమ్మవారి అంబారి ఊరేగింపు, ఆదివారంరాత్రి, సోమవారం రాత్రి అమ్మవారి ఫలహార బండ్ల ఊరేగింపు ఉంటుంది. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం 6 క్యూలైన్ లు ఏర్పాటు- చేశారు భక్తులు. బాట షోరూం నుంచి 2 , రాంగోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ నుంచి 2, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి 2 క్యూలైన్లు ఉన్నాయి. క్యూ లైన్ లో 16 మీటర్లకు ఒక ఎమర్జెన్సీ గేట్ ఏర్పాటు- చేశారు. భారీ పోలీస్ బందోబస్తుతో పాటు 70 సీసీటీ-వి కెమెరాల నడుమ బోనాల జాతర జరగనుంది. భక్తులకు ఇబ్బంది కలగకుండా, మొబైల్ వాష్ రూమ్స్ ఏర్పాటు చేశారు. ఉదయం వేళల్లో రద్దీ ఉంటుంది కాబట్టి జోగినిలు, శివశక్తులకు దర్శనం చేసుకునేందుకు స్పెషల్ టైం కేటాయించారు. శివ శక్తులు, జోగినిల కోసం మధ్యాహ్నం 2గంటల నుంచి 4 గంటల వరకు సమయం కేటాయించారు.

# ప్రాజెక్టులు అంటే కాంగ్రెస్... కమిషన్లు అంటే బిఆర్ఎస్

### గత బి ఆర్ ఎస్ మాజీ ఎమ్ ఎల్ ఏ కిషోర్ వి అన్ని నేరాలు-ఘోరాలే.

### ఇసుక దందా, దళిత బంధు తో కోట్లాది

### రూపాయలను కొల్లగొట్టింనా కిషోర్

### గాదరి కిషోర్ కుమార్ పై ధ్వజమెత్తిన కాంగ్రెస్

### పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్

**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి**



తుంగతుర్తి నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయడానికి వస్తున్న మా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, జిల్లా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు మందుల సామెలు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఖబర్దార్ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న హెచ్చరించారు. శనివారం పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ... నీ పదేళ్ల పరిపాలనలో తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో వెనుకబడిందని ధ్వజమెత్తారు. ఇసుక దందా, భూదందా దళిత బందు దందా లతో కోట్లాది రూపాయల కొల్ల కొట్టిన నీవు మా నాయకుల గురించి మాట్లాడే అర్హత లేదని వండిపడ్డారు.గత ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు పరిధిలో 51 వేల ఓట్ల తో నిన్ను రాజకీయ ప్రజాక్షేత్రంలో మట్టి కరిపించారని అన్నారు. ప్రాజెక్టులు అంటే కాంగ్రెస్ ప్రభుత్వం, కమిషన్లంటే బిఆర్ఎస్ తెలియజేస్తూ రాష్ట్ర ప్రజల సంక్షేమ ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్న మా నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే నియోజకవర్గంలో ఎక్కడ తిరగనియ్యం అని అన్నారు. మీ హయాంలో నియోజకవర్గంలో ఏ ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు వచ్చిందా..? ఏ ఒక్కరికైనా ఇందిరమ్మ ఇల్లు వచ్చిందా..? చెప్పాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రజా పాలనలో రైతు సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తున్నాడనీ తెలిపారు. భారతదేశంలో 29 రాష్ట్రాలలో ఎక్కడ కూడా సన్నబియ్యం ఇవ్వడం లేదనీ,మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు సన్న బియ్యం ఇచ్చిన ఘనత మాదే అని అన్నారు. ఇప్పటికైనా మా నాయకులపై చేసినానుచిత వ్యాఖ్యలకు బెషరత్ గా క్షమాపణ చెప్పాలని, లేదంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

# ఘనంగ అక్కినపల్లి నర్సయ్య జన్మదిన వేడుకలు



**అడ్డగూడూర్, అక్షిత ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవి కాల్వ గ్రామానికి చెందిన రజక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కెనేపల్లి నర్సయ్య జన్మ దిన వేడుకలు శుక్రవారం రామంతపూర్ లో మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో దామెర్ల వీరయ్య , బండి నర్సయ్య, ఆకారపు వెంకన్న, నీలగిరి అంతయ్య, కంచుగట్ల వీరభద్రీ , పర్రేపాటి శంకర్, నీలగిరి శ్రీను, దామెర్ల అశోక పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి 80,000/- రూపాయలు ఆర్థిక సహాయం

**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని మంగమ్మగూడెం గ్రామానికి చెందిన డప్పు యాదగిరి (46) ఇటీవలే అకాల మరణం చెందారు. మృతిచెందిన విషయం తెలుసుకున్న (1994-95) పదవ తరగతి బాల్యమిత్రులు అందరూ కలిసి తమతో పాటు చదువుకున్న మృతి చెందిన యాదగిరి కుటుంబ సభ్యులను పరామర్శించి, 80,000/-రూపాయలు అందజేశారు.



# గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలి

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**






మిర్యాలగూడ నియోజకవర్గంలో బీసీ గురుకులాలకు నూతన హాస్టల్ బిల్డింగ్స్ ఏర్పాటు చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. శనివారం నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నల్లగొండ గురుకులాల్లో ఖాళీలను గుర్తించి మిర్యాలగూడ నియోజకవర్గ నిరుపేద విద్యార్థులకు అవకాశం ఇవ్వాలని కోరారు. నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల రవాణా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హను మంత్ రావు, నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీరరెడ్డి, నకిరేకల్, నాగార్జునసాగర్ శాసనసభ్యులు వేముల వీరేశం, కుందూరు జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్, రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో "హస్తకళల థీమాటిక్ ఎక్సిబిషన్" ఘనంగా ప్రారంభం







**ఉప్పల్, అక్షిత ప్రతినిధి :**

ఉప్పల్ మినీ శిల్పారామంలో పది రోజులపాటు నిర్వహించబోయే "హస్తకళల థీమాటిక్ ఎక్సిబిషన్" ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా శ్రీమతి శృతి పాటిల్ ఐఐఎస్, అడిషనల్ డైరెక్టర్ జనరల్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో మరియు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, శ్రీమతి సువర్చలా, అసిస్టెంట్ డైరెక్టర్, అభివృద్ధి కమిషనర్ (హస్తకళలు), మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్, భారత ప్రభుత్వం, శ్రీ జి. కిషన్ రావు, ఐఏఎస్, శిల్పారామం స్పెషల్ ఆఫీసర్, దోశాడ కృష్ణచారి, నేషనల్ అవార్డు గ్రహీత (సిల్వర్ ఫిలిగ్రి) విజయసాగర్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్, ఏపిపిసి పాల్గొన్నారు. ముఖ్య అతిథులు ఎక్సిబిషన్‌లో ఏర్పాటు చేసిన వివిధ హస్తకళా స్టాల్స్‌ను సందర్శించి, కళాకారుల పనితీరును ప్రశంసించారు. వారు తయారు చేస్తున్న వస్తువుల తయారీ విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కళాకారులు ప్రభుత్వ ప్రోత్సాహకాలు మరియు శిక్షణలు పొందినవారు, తమ ఉత్పత్తులను అమ్ముతూ జీవనోపాధిని మెరుగుపరుచుకుంటున్నారు. ఈ సందర్భంలో శ్రీమతి శృతి పాటిల్ మాట్లాడుతూ, "మన సంప్రదాయ కళలకు స్థిరమైన ప్రోత్సాహం అవసరం. ఈ కళలను కొనసాగించాలంటే ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యం," అని అన్నారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా, ఈరోజు శ్రీమతి పావని శ్రీలత శిష్యులు కూచిపూడి నృత్య ప్రదర్శన అందించారు.ఇది ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ ఎక్సిబిషన్, అభివృద్ధి కమిషనర్ (హస్తకళలు), మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్, గోవెర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆర్థిక సహకారంతో, ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్, హైదరాబాద్ వారి నిర్వహణలో జూలై 12 నుండి 21వ తారీకు వరకు జరుగుతుంది. ఇందులో 50 మంది హస్తకళాకారులు పాల్గొంటున్నారు. కొండపల్లి బొమ్మలు, నరసాపురం లేసు, చేర్యాల పెయింటింగ్స్, సవర పెయింటింగ్స్, లక్క బొమ్మలు, పామ్ లీఫ్ క్రాఫ్ట్, బోబిన్ లేస్ వంటి అనేక హస్తకళ ఉత్పత్తుల ప్రదర్శనతో పాటు అమ్మకాలూ జరుగుతాయి. ప్రతి రోజూ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు కూడా సందర్శకులకు ఆకర్షణగా నిలవనున్నాయి.

# అభివృద్ధిని చూడలేని ..కబోది .గాదరి కిషోర్

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే మందుల సామేలు పై విమర్శలు చేయడం తగదు

### నియోజకవర్గంలో 1400 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు

### కెసిఆర్, కేటీఆర్ మెప్పు కొరకే కిషోర్ .. విమర్శలు

**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి......**

తుంగతుర్తి నియోజకవర్గంలో 1400 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు సాగుతున్నప్పటికీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలుపై అసత్య ఆరోపణలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కళ్ళుండి అభివృద్ధి చూడలేని కబోది అని తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమలగిరి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కెసిఆర్, కేటీఆర్ మెప్పు కొరకే గాదరి కిషోర్ అభివృద్ధి జరుగుతున్న నేడు తప్పుడు మాటలు మాట్లాడడం అతని వివేకానికి నిదర్శనమని అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో 45 కోట్ల నిధులతో 100 పడకల దవాఖాన అభివృద్ధి సాగుతున్నది. తిమ్మాపురం కోడూరు కొమ్మల సంఘం మీదుగా వెంకేపల్లి వరకు బ్రిడ్జితో సహా 32 కోట్లతో అభివృద్ధికి నిదర్శనం. గడిచిన 30 సంవత్సరాల కాలంలో ఏ ఎమ్మెల్యే చేలేని పనిని వెంబటిలో దళిత వీధుల్లో ఐటెన్షన్ వైర్లు మార్పించిన ఘనత మందుల సామేలు దక్కిందని అన్నారు. తుంగతుర్తి నుంచి రావులపల్లి ఎక్స్ రోడ్డు వరకు 13 కోట్ల నిధులతో నేడు రోడ్డు నిర్మాణ పనులకు కొనసాగుతున్నాయి. నీవు ఎప్పటినుంచి గొట్టిపర్తికి పోయేటప్పుడు వెళ్లే రహదారి పనులు కనబడుట లేదని విమర్శించారు. ఉద్యమ నాయకుడు దళిత బిడ్డ దళిత ఎమ్మెల్యే మందుల సామేలుపై నీ విమర్శలు చదువుకున్న సంక నాకి పోయాయని అన్నారు. అక్రమ ఇసుక దోపిడీ, డబ్బు సంపాదన కొరకు ఏకంగా రైతులనే చంపిన చరిత్ర నీదని అన్నారు. ముఖ్యమంత్రి ఎమ్మెల్యే పై అసత్యపు ఆరోపణలు చేస్తే నిన్ను రానున్న రోజుల్లో గ్రామాల్లో తిరగనియ్యమని ఘాటుగా హెచ్చరించారు. ఈనెల 14న తిరుమలగిరిలో జరిగే బహిరంగ సభలో ముఖ్యమంత్రి వెనకబడుతున్న తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం వస్తున్నారని ప్రత్యేక నిధులు రానున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కలకోట్ల మల్లేష్ దాసరి శ్రీనివాస్ తంగళ్ళపల్లి నాగరాజు చంటి తదితరులు పాల్గొన్నారు.



# సిఎం సభ ప్రాంగణాన్ని పరిశీలించి.... పలు సూచనలు చేసిన....జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు జూలై 14 న తిరుమలగిరి పట్టణంకు విచ్చేస్తున్న సందర్భంగా శనివారం సభ ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. సభా ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను స్టేజిని కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు అనంతరం వాహనాలు నిలుపుటకు ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాల వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. బార్కెట్స్ ఏర్పాటు వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సభకి వచ్చే ప్రజలకి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలని, త్రాగు నీరు ఏర్పాటు చేయాలని తెలిపారు. అధికంగా వాహనాలు వస్తాయి కాబట్టి ట్రాఫిక్ ని నియంత్రించాలని పార్కింగ్ స్థలాలకి అప్రోచ్ రోడ్లు పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవరావు,డి ఎస్ ఓ మోహన్ బాబు, డి ఎం ప్రసాద్, తహసీల్దార్ హరిప్రసాద్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

రైతులు ఆదాయం వచ్చే పంటల సాగుపై దృష్టి సారించాలి



వార్త 3లో

www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY



తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 13 జూలై 2025

పేజీలు : 8

# ప్రమాదాలు చేస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు

## రాష్ట్ర రవాణా, బీసీ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్

పొరపాటుగా ప్రమాదాలు చేస్తే అవసరమైతే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసేలా భవిష్యత్తులో చర్యలు చేపట్టనున్నమని రాష్ట్ర రవాణా, బీసీ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వాహనాల వెనకవైపు రిఫ్లెక్టర్ రేడియం స్టిక్కర్లను తప్పనిసరిగా వేసుకునే విధంగా జీవో తీసుకురానున్నమని ,అలాగే డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసే ఆలో చనలో ఉన్నట్లు ఆయన తెలిపారు.




వార్త 2లో



## మల్కాపూర్ బి ఆర్ ఎస్ కన్వీనర్ గా ముదిగొండ వెంకటేష్

వార్త 8లో



## నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం చేసిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వార్త 8లో

## లక్షలు హెచ్చించినా. . నెరవేరని లక్ష్యం

మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఇన్వర్టర్ నిరుపయోగం



వార్త 2లో

# చిలుకూరు గడ్డకే వన్నె తెచ్చిన బిడ్డ "దొడ్డ"

నేలకొరిగిన కమ్యూనిస్టు వృక్షం దొడ్డ నారాయణ రావు

దొడ్డ మరణంతో కదిలిన అగ్ర నాయకులు

శోకసంద్రంలో చిలుకూరు



వార్త 8లో



## బందారంలో డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమం

వార్త 8లో

# ప్రమాదాలు చేస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు

## రాష్ట్ర రవాణా, బీసీ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

పొరపాటుగా ప్రమాదాలు చేస్తే అవసరమైతే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసేలా భవిష్యత్తులో చర్యలు చేపట్టనున్నమని రాష్ట్ర రవాణా, బీసీ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వాహనాల వెనకవైపు రిఫ్లెక్టర్ రేడియం స్టిక్కర్లను తప్పనిసరిగా వేసుకునే విధంగా జీవో తీసుకురానున్నమని ,అలాగే డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసే ఆలో చనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. శనివారం మంత్రి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖల





మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని దండంపల్లి వద్ద 8 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనం నడపడం, వాహనం ఫిట్నెస్ లేకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని తగ్గించేందుకు ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ఉపయోగపడుతుందని అన్నారు. మనిషికి జబ్బు చేసినప్పుడు సీటీ స్కాన్ తీసిన విధంగానే ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లో సాంకేతిక పరికరాల సహాయంతో సుమారు 15 అంశాలలో వాహనం రోడ్డుపై తిరిగేందుకు పనికి వస్తుందా లేదా అన్నది నిర్ధారిస్తుందని తెలిపారు. రవాణా రంగంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకురావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్కటి 8 కోట్ల రూపాయల వ్యయంతో 17 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు రవాణా శాఖ ద్వారా స్క్రాపింగ్ పాలసీని తీసుకువచ్చామని, ఏటీసీ వల్ల ప్రతి వాహనం వాహన సారథి పరిధిలోకి వచ్చే విధంగా తెలంగాణను వాహన సారధిలో భాగస్వామ్యం చేశామని, ట్రాఫిక్ అవేర్నెస్ లో భాగంగా ట్రాఫిక్ అవేర్నెస్ క్యాంపుల నిర్వహణ, పాఠశాలల్లో విద్యార్థులకు క్లబ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్ లను ఆటోమేటిక్ గా నిర్వహించి ఆ టెస్ట్ లో పాస్ అయితేనే డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని, పాశ్చాత్య దేశాల మాదిరిగానే తెలంగాణలో సైతం ఎవరైనా నిబంధనలు అతిక్రమించితే జరిమానా విధించడమే కాకుండా, పొరపాటున వాహన ప్రమాదం చేసినట్లయితే అవసరమైతే వారి లైసెన్స్ రద్దు చేసేలా చర్యలు చేపట్టనున్నామని వెల్లడించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు వలన 20 నెలల్లో 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం



చేశారని, నల్గొండ జిల్లాకు 70 ఈ బస్సులు ఇవ్వగా, 10 బస్సులు నార్కెట్ పల్లికి,తక్కినవి ఇతర ప్రాంతాలకు తిప్పనున్నట్లు వెల్లడించారు. నార్కెట్ పల్లికి 80 కొత్త బస్సులు కావాలని, అలాగే నార్కెట్పల్లికి నూతన డిపో ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని రవాణా శాఖ మంత్రితో విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ వాహనాల ఫిట్నెస్ సరిగా లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రమాదాల నివారణలో భాగంగా నల్గొండ జిల్లాలో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం సంతోషమని, జిల్లా యంత్రాంగం తరపున ఏటీసీకి అవసరమైన సహకారం ఇస్తామని తెలిపారు. జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీవాణి మాట్లాడుతూ మాన్యువల్ గా కాకుండా మిషన్ ద్వారా వాహనాలను పరీక్షించే అవకాశం ఏటిసి ద్వారా ఉందని తెలిపారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రవాణా శాఖ కమిషన్ చంద్రశేఖర్, విశ్రాంత ఆర్టీవో మోహన్ రెడ్డి ,ఆర్టిఏ మెంబర్లు రాజిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లక్షలు హెచ్చించినా.. నెరవేరని లక్ష్యం

## మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఇన్వర్టర్ నిరుపయోగం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

లక్షలు హెచ్చించినా..లక్ష్యం నెరవేరడం లేదు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో సుమారు 3 లక్షల రూపాయల వ్యయంతో 16 బ్యాటరీలతో ఏర్పాటు చేసిన ఇన్వర్టర్ ను అధికారులు గత సంవత్సన్నర కాలం నుండి నిర్వహణ చేయకపోవడం నిరర్ధకంగా మారాయి. మున్సిపాలిటీలో కంప్యూటరికనతో విద్యుత్ సరఫరా నిలిచి పోతే ఇన్వెర్టర్లతో నడిపించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన ఇన్వర్టర్లను వినియోగించిన దాఖలాలు లేవు. నిత్యం ప్రజలు వచ్చే మున్సిపాలిటీలో ఆస్తి పన్ను, నీటిపన్ను, ఇతర ట్రేడింగ్ లైసెన్స్ పొందేందుకు వచ్చే ప్రజలకు విద్యుత్ సరఫరా నిలిచి పోయినప్పుడు ఉపయోగించక నిరుపయోగంగా, నిర్వహణ చేయకుండా ఉంచారు. వాడిన, వాడుకున్న కొనుగోలు చేయడం అవసరమున్న లేకున్న కొనడమే లక్ష్యంగా మున్సిపాలిటీలో సాగుతున్న తతంగం. మొత్తం మీద ప్రజాధనం దుర్వినియోగం చేశారని ప్రజలు ఆరోపించారు.

# ఆలయాన్ని మరింత అభివృద్ధి పరచాలి

## బిజెపి జిల్లా కార్యదర్శి మాజీ కౌన్సిలర్ పొట్టి రాములు,బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, న్యాయవాది పొట్టి శ్రీనివాస్

## శ్రీ లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లో గల శ్రీ స్వయంభు లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో ప్రతి



శనివారం నిర్వహించే అన్నదానంలో భాగంగా ఈ శనివారం బిజెపి జిల్లా కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ పొట్టి రాములు, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, ప్రముఖ న్యాయవాదులు పొట్టి శ్రీనివాస్ సోదరుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి రాములు మాట్లాడుతూ.... లక్ష్మీ నరసింహ స్వామి చాలా మహిమాన్వితమైన దేవుడని ప్రతి శనివారం ఒక జాతరల అశేష సంఖ్యలో ప్రజలు భక్తులు స్వామివారి దర్శనాలు చేసుకోవడం నిజంగా సంతోషించదగ్గ విషయమని అన్నారు. భక్తులు ప్రజలందరూ కలిసి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని, అదేవిధంగా భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు.

# నేలకొండపల్లి జెడ్పిటిసి బరిలో ఆప్ అభ్యర్థిగా పసుమర్తి శ్రీనివాస్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రాబోయే జడ్పిటిసి ఎన్నికల బరిలో నేలకొండపల్లి జడ్పిటిసి స్థానములో ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థిగా ప్రముఖ సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ బరిలో ఉంటానని తెలిపారు. పాలకులను ప్రభుత్వ వ్యవస్థలో లోపాలను ప్రశ్నిస్తూ ఆక్రమణలను అక్రమాలను వెలికితీస్తూ నేలకొండపల్లి మండలంలో పసుమర్తి శ్రీనివాస్ ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్నారు. ఆమ్ ఆద్మీ జాతీయ పార్టీ తరపున పాలేరు నియోజకవర్గ ఇన్చార్జిగా పలు కార్యక్రమాలలో యాక్టివ్ గా కొనసాగుతున్నారు. నేలకొండపల్లి జెడ్పిటిసి బరిలో పోటీ చేస్తున్నట్లు మా ప్రతినిధితో తెలిపారు. నిజాయితీగా నిస్వార్థంగా పనిచేస్తానని మండల ప్రజలు తమకు ఒకసారి జడ్పిటిసిగా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.

**స్థానిక సంస్థల ఎన్నికల బరిలో ఆమ్ ఆద్మీ పోటీ**



పాలేరు నియోజకవర్గంలో నాలుగు జెడ్పిటిసి అన్ని ఎంపీటీసీ అన్ని గ్రామ పంచాయతీలలో ఆమ్ ఆద్మీ పార్టీ తరపున అభ్యర్థులు బరిలో ఉంటారని ప్రజలకు సేవ చేయాలనే తపన నిస్వార్థ రాజకీయంపై ఆసక్తి ఉన్న యువతీ యువకులు ఆమ్ ఆద్మీ పార్టీ తరపున పోటీ చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# రైతులు ఆదాయం వచ్చే పంటల సాగుపై దృష్టి సారించాలి

-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

-నాణ్యమైన పామాయిల్ మొక్కలను మాత్రమే రైతులు నాటేలా చర్యలు

-నవంబర్ నాటికి పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభించాలి

-జిల్లాలో వక్క తోట సాగుకు ప్రయోగాత్మకంగా చర్యలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రైతులు ఆదాయం వచ్చే పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రి శనివారం కొణిజెర్ల మండలం అంజనాపురం గ్రామంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ డ్రైవ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు.ఆయిల్ పామ్ మొక్కల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతుల సందేహాలను శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ వి ప్రసాద్ నివృత్తి చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు డ్రిప్ సౌకర్యం త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఆయిల్ పామ్ పంట సాగు లాభాలను వివరిస్తూ పంట విస్తీర్ణం పెరిగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటే సమయంలో తప్పనిసరిగా గుంతలు 2 ఫీట్ల వరకు తవ్వాలని అన్నారు.ఆయిల్ పామ్ మొక్కల నర్సరీ నుంచి నాణ్యమైన మొక్కలను మాత్రమే రైతులకు అందించాలని నర్సరీలో ఉన్న లోపాలను పూర్తి స్థాయిలో తొలగించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. పామాయిల్ మొక్కల నాణ్యతను వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు.పామాయిల్ ఫ్యాక్టరీ నవంబర్ నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రారంభించాలని ఆ దిశగా పనులు పూర్తి చేయాలని అన్నారు.రిఫైనరీ పనులు కూడా స్థానికంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు.ఫ్యాక్టరీ త్వరగా ఏర్పాటు చేయడం వల్ల స్థానికంగా ఉపాధి లభించడంతో పాటు ప్రభుత్వానికి రైతులకు ఆదాయం అధికంగా లభిస్తుందని అన్నారు.సీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కూడా ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారాలు అందిస్తామని అన్నారు. దేశంలో ఎక్కడా సీడ్ ఫ్యాక్టరీ లేదని మన దగ్గర ఏర్పాటు చేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి దావోస్ లో ఒప్పందం చేసుకున్నారని అవసరమైన భూమి రైతులకు ఎటువంటి నష్టం లేకుండా సేకరించేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.మన దగ్గర రెండు మూడు ఎకరాలలో పామాయిల్ పంట సాగు చేస్తే మల్టీ నేషనల్ కంపెనీలో పని చేస్తే లభించే ఆదాయం కంటే ఎక్కువ సంపాదించే ఆస్కారం ఉంటుందని అన్నారు.ఆధునిక సాంకేతిక వినియోగిస్తూ పామాయిల్ దిగుబడి పెరిగేలా చూడాలని అన్నారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వక్క మొక్కలు నాటామని అన్నారు.మన దగ్గర పొలాలలో వక్క తోటలు పండించడానికి ప్రయోగాత్మకంగా చర్యలు తీసుకున్నామని అన్నారు.రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 18 నెలల కాలంలో లక్షా ఐదు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేశామని అన్నారు.మే నెలలో కురిసిన వర్షాలతో కొంత మంది రైతులు పంట సాగు ప్రారంభించారని ప్రస్తుతం వారికి ఇబ్బంది కలగకుండా సీతారామ ఎత్తిపోతల పథకం నుంచి జలాలను నాగార్జున సాగర్ ఆయకట్టుకు సరఫరా చేసేందుకు నిర్ణయించి నేడు విడుదల చేశామని అన్నారు.రైతులు వరి కు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని అన్నారు. ప్రస్తుతం తాను వక్క తోట సాగు చేస్తున్నానని ఈ పంట 60 సంవత్సరాల పాటు దిగుబడి ఇస్తుందని తన సాగు బాగా జరిగితే మిగిలిన రైతులకు కూడా ఈ పంట విస్తరించేలా ప్రభుత్వం నుంచి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేడు జరిగిన పామాయిల్ ప్లాంటేషన్ కార్యక్రమం విజ్ఞాన వేదికగా ఉపయోగపడిందని అన్నారు. పామాయిల్ పంట సాగు సంబంధించి చేసే పొరపాట్లు వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి క్లుప్తంగా వీడియోలు తయారు చేసి వాట్సప్ యూట్యూబ్ ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ రైతులు నమ్మకంతో పామాయిల్ పంట సాగు చేస్తున్నారని చిన్నకారు రైతులకు నాణ్యమైన మొక్కలను అందించాలని రైతులు నష్టపోకుండా చూసుకోవాలని క్షేత్ర స్థాయిలో రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని అన్నారు.రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ఫ్యాక్టరీ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన సహాయ సహకారాలు పూర్తి స్థాయిలో అందిస్తామని ఇప్పటికే 18 సంవత్సరాలు గడిచిందని ఫ్యాక్టరీ ప్రారంభం ఇంకా ఆలస్యం చేయవద్దని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ మంత్రి ప్రోత్సాహంతో తాను కూడా 25 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేయడం జరిగిందని అన్నారు. ఆయిల్ పామ్ పంట పై అవగాహన కార్యక్రమాలు రెగ్యులర్ గా పెట్టాలని అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో రైతులు పామాయిల్ వైపు ఆసక్తి చూపుతున్నారని ఆ ప్రాంతానికి నాగార్జున సాగర్ భక్త రాందాసు నుంచి సాగు నీళ్ళు వస్తాయని, సీతారామ ప్రాజెక్టు కూడా లింక్ అవుతుందని పుష్కలంగా నీరు అందుబాటులో ఉంటుందని, ఇక్కడ పెద్ద ఎత్తున పామ్ ఆయిల్ పంటలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎంవి మధుసూదన్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి పుల్లయ్య కొణిజర్ల మండల తహసీల్దార్ అరుణ విద్యుత శాఖ అధికారులు సంబంధిత శాఖ అధికారులు శాస్త్రవేత్త డాక్టర్ ఎన్వి ప్రసాద్ గోద్రెజ్ అగ్రోవెట్ ప్రతినిధులు అగ్రి హార్టికల్చర్ సొసైటీ సలహాదారు నల్లమల వెంకటేశ్వర రావు ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.




# సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ ఉచిత శిక్షణ కోసం ఆన్లైన్ పరీక్ష విజయవంతం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ బిసి స్టడీ సర్కిల్ ఖమ్మం నందు సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ (ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్) ఉచిత శిక్షణ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ ఇంజనీరింగ్ పొన్నేకల్ కళాశాల నందు ఆన్లైన్లో పరీక్షకు 197 మంది దరఖాస్తు చేసుకోగా 113 మంది విద్యార్థులు హాజరయ్యారు ఆన్లైన్ పరీక్షకు సహకరించిన కాలేజీ యాజమాన్యానికి హెచ్ ఓ డి సుదర్శన్ మరియు కాలేజీ సిబ్బందికి బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ఇలా,, ప్రయాణం చేసేదెలా

ప్రమాదాలకు గురయ్యే అవకాశం డిండి , దేవరకొండ , రోడ్డు

నిత్యం వందలాది వాహనాలు నడిచే రోడ్డు ,, అధికాయిల పట్టింపు ఏది

**డిండి/ అక్షిత ప్రతినిధి :**

వివిధ గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే బీటీ రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారడంతో వాహనదారులు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారు కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించినటువంటి బీటీ రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారడంతో వాహనదారులకు ప్రయాణికులకు రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా మారిందని అలాగే నిత్యం వందలాది వాహనాలు రోడ్డు మార్గాన ప్రయాణిస్తారని ప్రయాణికులు వాపోతున్నారు. గుంతల మయంగా మారినటువంటి రోడ్డును మరమతులు చేపట్టడానికి ప్రజా ప్రతినిధులు అధికారులు ఎందుకు ముందుకు రావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. గోనకోల్, బొగ్గులదోన, ప్రతాప్ నగర్, గోనబోయినపల్లి, కే గౌరారం, ఎర్రారం, కామేపల్లి, గౌరారం, బొలనపల్లి, చెరుకుపల్లి, వివిధ తండాల నుండి నిత్యం



ఎంతో మంది ప్రయాణికులు మండల కేంద్రానికి వస్తూ పోతు ఉంటారు కావున ప్రమాదాలకు గురికాకుండా అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని గుంతల మయంగా మారినటువంటి డిండి, దేవరకొండ రోడ్డును మరమ్మతులు చేపట్టాలని అధికారులను, వివిధ గ్రామాల ప్రజలు కోరారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గులాబీ జెండా ఎగురావేయాలి...!

## గెలుపే లక్ష్యంగా కార్యకర్తలందరూ కృషి చేయాలి ...!!

## సీనియర్ నాయకులు గద్దల నర్సింగ రావు, పెద్ది రాజి రెడ్డి, కొమ్ము రాజు...!!!



**జనగామ/ బచ్చన్నపేట. అక్షిత ప్రతినిధి:**

శనివారం రోజున జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి... ఆదేశాల మేరకు బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు గందమల్ల నరేందర్ అధ్యక్షతన... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి ముఖ్య కార్యకర్త సమావేశంలో... జనగామ జిల్లా నుండి పార్టీ సీనియర్ నాయకులు ఇంచార్జ్ లు... గద్దల నర్సింగరావు, పెద్ది రాజిరెడ్డి, కొమ్ము రాజు లు మాట్లాడుతూ... రాబోయే ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు అందరు సమిష్టిగా ఉండి... గెలుపు కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు ఇర్రి రమణా రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు పందిపెల్లి సిద్ధిరాంరెడ్డి, కొండి వెంకట్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ ఎండీ షబ్బీర్, జిల్లెల్ల మహేందర్ రెడ్డి, ఎండీ అజీమ్, ఎండీ దస్తగిరి, బొమ్మేన ఆంజనేయులు గౌడ్, ఎండీ కైసార్, బోడిగం గోవర్ధన్ రెడ్డి,బొమ్మేన సందీప్ గౌడ్, కవ్వం కరుణాకర్ రెడ్డి, కామిడి శ్రీనివాస్ రెడ్డి, ఏనుగుల కనకయ్య, మచ్చ సతీష్,మార్క బిక్షపతి, జితేందర్ రెడ్డి, కుకూడాల పూలయ్య, ఎద్దు సత్యకుమార్, ఉప్పులోజు నరసింహ చారి, జితేందర్ రెడ్డి, సుబ్బుర్ కిషన్, గందమల్ల కిష్టయ్య, జిల్లెల్ల దుర్గాప్రసాద్, ఎండీ మున్నా, జల్లి సమ్మయ్య, వడ్డేపల్లి యాకం రెడ్డి, శివరాత్రి రాజు,గందమల్ల మహేష్, గర్నపెల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో మున్సిపాలిటీ అభివృద్ధి

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

మున్సిపాలిటీలోని కమ్మగూడా,రాగన్నగుడా,మన్నెగూడ, తుర్కయంజాల్ మున్సిపాలిటీలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ వివిధ రకాల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి,మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకురుమ మంగమ్మ, మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తులను పరిష్కరించాలి

## తహశీల్దార్ కార్యాలయాల ఆకస్మిక తనిఖీ

## రెవిన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**



భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సంబంధిత పెండింగ్ దరఖాస్తులు విచారణ చేసి త్వరగా పరిష్కరించాలనిరెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తహశీల్దార్ లను ఆదేశించారు. శనివారం అదనపు తహశీల్దార్ కార్యాలయంలను ఆకస్మిక తనిఖీ చేశారు. మహబూబ్ నగర్ అర్బన్,రూరల్,కోయిల్ కొండ, హన్వాడ,మహమ్మదా బాద్,నవాబ్ పేట, బాలా నగర్, జడ్చర్ల మండల తహశీల్దార్ కార్యాలయంలను రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆకస్మిక తనిఖీ చేసి భూ భారతి రెవెన్యూ




సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం,రేషన్ కార్డులు జారీకి విచారణ,సిఎం ప్రజావాణి దరఖాస్తులు,ఓటర్ జాబితా లో మార్పులు, చేర్పులు దరఖాస్తులు పెండింగ్ ఆయా తహశీల్దార్ లతో సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఎన్ని వచ్చాయి, ఏ సమస్యలపై వచ్చాయి. వాటి పరిష్కారంపై నోటీస్, విచారణ చేసి త్వరగా పరిష్కారం చేయాలని ఆదేశించారు. సిఎం ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని ఆదేశించారు. తహశీల్దార్ లాగిన్ లో ఉన్న రేషన్ కార్డు దరఖాస్తులు క్షేత్ర స్థాయి విచారణ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు, నమోదు దరఖాస్తులు బి.ఎల్. ఓ.లు,సూపర్వైజర్ లు త్వరగా విచారణ చేసి పరిష్కరించాలని కోరారు.



# ఆటో డ్రైవర్లకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించిన ఎస్ఐ రాజు




**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి కమాన్ వద్ద ఆటో డ్రైవర్లకు షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్,ఇవిటీజింగ్, పోక్సో,షీ టీమ్స్, యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు సూచించారు. మరియు మహిళలను ఆటోలో ఎక్కించుకొని వెళ్లేటప్పుడు వారితో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు. చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగాఉండాలన్నారు. పిల్లలను బాగా చదివించాలని తెలిపారు. చదువు ఒక్కటే పిల్లలదశాదిశా మారుస్తుందన్నారు. సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించిన కార్యక్రమంలో కొమురవెల్లి ఎస్ఐ రాజు, హుస్నాబాద్ షీటీమ్ బృందం, హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ ఉన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పోలీసు బందోబస్తు

## జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

బందోబస్తు ఏర్పాటులో భాగంగా పార్కింగ్ ప్రదేశాలు, రోడ్డు మార్గాలు, ఎలిప్యాడ్ ప్రాంతం, గ్యాలరీలు, సభ ప్రాంగణం లవద్ద రక్షణ చర్యలు పరిశీలించారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి విధులు నిర్వర్తిస్తాము అన్నారు. ఏర్పాట్లకు సంబంధించి అదనపు



ఎస్పీలు, డిఎస్పిలు, స్థానిక సిఐలు ఎస్ఐలతో కలిసి మాట్లాడుతూ బందోబస్తు నిర్వహణలో సలహాలు సూచనలు అందించారు, భద్రత విషయంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ఇతర శాఖలతో కలిసి సమన్వయం చేసుకొని రక్షణ కల్పించాలని సూచించారు. ముఖ్యంగా ట్రాఫిక్ పునరుద్దరణ, సభకు వచ్చే వాహనాలను చూపిన పార్కింగ్ ప్రదేశంలో శ్రేణిలో పెట్టడం ముఖ్యమని అన్నారు. ఎస్పి గారి వెంట అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, డి ఎస్పి లు ప్రసన్న కుమార్, నరసింహ చారి, సి ఐ లు, ఉన్నారు.



# బాలికల ఆశా దీపం బాలసదనం...!

### కలెక్టర్ ప్రత్యేక చొరవతో రూపురేఖలు మారిన బాలసదనం...!!

### అందమైన పెయింటింగులు, నాణ్యమైన టైల్స్ తో బాలసదనం అభివృద్ధి పనులు పూర్తి...!!!

### మెరుగైన భవిష్యత్ కి భరోసా కల్పన...!!!!

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బాలికల సంరక్షణకు, వారి ఆనందం కోసం వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. మహిళ, శిశు, సంక్షేమ,వికలాంగుల, వయోవృద్ధుల శాఖ నిర్వహిస్తున్న బాలసదనంలో 30 సీట్లు ఖాళీగా



ఉండగా 25 మంది ఆశ్రయం పొందుతున్నారన్నారు. వారందరూ ఒక ఆశ్రమంలో ఉంటున్నట్టుగా కాకుండా ఒక ఇంట్లో ఉన్నట్టు ఫీల్ అయ్యేలా చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. మంచి చదువు, ఆహ్లాద వాతావరణం, భోజనం వీటితో పాటు...బాలికల రక్షణ కోసం



బాలసదనంలో... సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసామన్నారు. గోడల మీద ఆకర్షనియమైన పెయింటింగ్ పనులు, మెరుగైన ఫ్లోరింగ్, ఇతర అత్యవసర వసతులతో బాలసదనం నవశోభను సంతరించుకుందన్నారు. జిల్లాకు చెందిన అర్హులైన బాలికలు అనగా... తల్లిదండ్రులు లేనివారు, నిరాదరణకు గురైన బాలికలు... ఇందులో వసతి పొందవచ్చున్నారు. మెరుగైన భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు...5వ తరగతి పూర్తిచేసిన వెంటనే, బాలికలను 6వ తరగతికి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ) బడులలో చేర్పించి, వారి విద్యాభ్యాసం నిరాటంకంగా కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇది బాలికల ఉన్నత విద్యకు, ఉజ్వల భవిష్యత్తుకు ఒక బలమైన పునాది వేస్తుందన్నారు.

**ఆధునిక సౌకర్యాలతో కూడిన వసతులు:**

**ఫ్లోరెన్స్, జిల్లా సంక్షేమ అధికారి**

ఇటీవల రూ. 6,50,000/ నిధులను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంజూరు చేయడం వల్ల ప్రభుత్వ బాలికల బాలసదనం (చిల్డ్రన్ హోమ్), ఇప్పుడు బాలికలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన గృహంగా రూపుదిద్దుకుంది. కలెక్టర్ చొరవతో ఇటీవల పూర్తిచేసిన అభివృద్ధి పనుల వల్ల బాలసదనంలోని నివాస వాతావరణం గణనీయంగా మెరుగుపడింది. రంగురంగుల గోడలు, పరిశుభ్రమైన ఫ్లోరింగ్, సురక్షితమైన, రక్షణ వాతావరణం బాలికలకు మరింత ఆహ్లాదకరమైన అనుభూతిని కలిగిస్తున్నాయి. అంతేకాకుండ బాలికల హక్కులు, చట్టాలు, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థపై అవగాహన వంటి ప్రేరణాత్మక సందేశాలతో కూడిన పెయింటింగ్‌లు బాలసదనం ల ఆకర్షనీయంగా కనపడుతున్నాయి. బాలసదనంలో నివాసం, పౌష్టికాహారంతో కూడిన భోజనం, నాణ్యమైన విద్య, వినోదకరమైన కార్యక్రమాలు, మొదలైనవి పూర్తిగా ఉచితంగా కల్పిస్తున్నాం.

**. దరఖాస్తు చేసుకోవలసిన విధానం:**

ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకునే ఆసక్తి గల, అర్హులైన బాలికల తల్లిదండ్రులు/సంరక్షకులు లేదా సంబంధిత వ్యక్తులు తక్షణమే జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాన్ని సంప్రదించి, బాలసదనంలో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మరింత సమాచారం కొరకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాన్ని సందర్శించగలరు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి బాలికా సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము. కలెక్టర్ ఆదేశాల మేరకు పనులు విజయవంతంగా పూర్తికావడంతో, ఈ బాలసదనం బాలికలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందిస్తోందని అధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రంగు రంగు పెయింటింగ్ లను చూడడం మేము ఇదే మెదటిసారి అని... పెయింటింగ్ లో రాసిన కొటేషన్స్ మాకు బాగా నచ్చాయాని .. గోడలు ఇప్పుడు ఒక టీవీ లా కనిపిస్తున్నాయని బాలికలు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఇక్కడి టీచర్లు బాగా చూసుకుంటున్నారని... సమయానికి భోజనం, స్నాక్స్ పెడుతున్నారని..సొంత బిడ్డ ల్లా చూసుకుంటున్నారనీ ఆశ్రయం పొందుతున్న బాలికలు హర్షం వ్యక్తం చేసారు.




## ఆల్ఫా సెలూన్ షాపును ప్రారంభోత్సవం చేసిన కార్పొరేటర్ హమీద్ పటేల్..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

కొండాపూర్ డివిజన్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆల్ఫా హెయిర్ సెలూన్ షాపును ప్రారంభోత్సవం కి ముఖ్య అతిధిగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ హాజరై స్థానిక నాయకులతో కలసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆల్ఫా హెయిర్ సెలూన్ షాపు యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా ఖాదర్ భాయ్, అయూబ్ భాయ్, శ్రీనివాస్ చౌదరి, ఖలీల్, షబ్బీర్ అలీ, తాడేం మహేందర్, కాశెట్టి అంజి, షేక్ ఇమామ్, సంజు, సత్తార్, మొహ్మద్ వసీమ్, అభి అక్షయ్, కిరణ్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## చలో సూర్యాపేట బిజెపి రాష్ట్ర అధ్యక్ష పర్యటన విజయవంతం చేయండి

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులుసంకినేని వెంకటేశ్వరరావు**

**కోదాడ అక్షిత ప్రతినిధి**

ఈనెల 14వ తేదీన రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు సూర్యాపేట జిల్లా కేంద్రంలో పర్యటించనున్న సందర్భంగా వారి పర్యటనను విజయవంతం చేయాలని కోరుతూ కోదాడ పట్టణ కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది... ఇట్టి సమావేశానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వం౯రావు , జిల్లా ప్రచారి రాజమౌళి హాజరై మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన ఎన్ రామచంద్ర రావు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నియామకం అయిన తర్వాత మొదటిసారి వారి సొంత ప్రాంత అయిన సూర్యాపేట జిల్లాకు విచ్చేయుచున్న సందర్భంగా నాయకులు కార్యకర్తలు అందరూ రాష్ట్ర అధ్యక్షులు పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.. ప్రతి పోలింగ్ బూత్ నుండి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు తరలివచ్చి రాష్ట్ర అధ్యక్షుని పర్యటనను విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, రాష్ట్ర నాయకులు కనగాల వెంకటరామయ్య, నూనె సులోచన, కడియం రామచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, పట్టణ అధ్యక్షులు గోదేశీ లక్ష్మణ్ పట్టణ మాజీ అధ్యక్షులు సాతులూరి హనుమంతరావు, ఓరుగంటి కిట్టు, జిల్లా జనార్ధన్ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఈనెల 14న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రంలో రాష్ట్రస్థాయి పంపిణీ కార్యక్రమం మహాసభ విచ్చేయుచున్న ముఖ్యమంత్రి గారి సభను విజయవంతం చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షులు కోటంరెడ్డి వినయ్ రెడ్డి కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ పేద ప్రజలను పట్టించుకోలేదని రాష్ట్రంలో అవినీతి అక్రమాలు కమిషన్ల తో రాష్ట్రాన్ని మిగులు బడ్జెట్లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని అన్నారు పేదలకు సన్న బియ్యంతో పాటు రేషన్ కార్డులు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దే అన్నారు అభివృద్ధి సంక్షేమాన్ని రెండింటిని రాష్ట్ర ప్రజలకు అందించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , నూతి సత్యనారాయణ గౌడ్, శ్రీనివాసరావు, తిరుమలగిరి మండలం అధ్యక్షులు ఎలోసోజు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మీ లాల్ నాయక్ ,పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, సూర్యాపేట జిల్లా యూత్ ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మండల యూత్ అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్, యూత్ ఉపాధ్యక్షులు బోండ్ల వంశీ, కందుకూరి లక్ష్మయ్య, పత్తేపురం సుధాకర్, బత్తుల శ్రీను,వెల్లంల నాగరాజు, దండుగల యాదగిరి , అబ్బాస్, గణేష్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు మంచి లాభదాయకం

## -డిసిసిబి డైరెక్టర్ మల్లి బాబు యాదవ్, ఉధ్యాన పట్టు పరిశ్రమ డైరెక్టర్ ముత్యాలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కు సంబంధించిన వ్యవసాయ భూమిలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ ప్రోగ్రాం క్రింద ఆయిల్ ఫామ్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూనెల వాడకం విపరీతంగా ఉందని దానిలో పామాయిలు ఎక్కువగా వాడుతున్నారని దేశంలో కోటి ఎకరాలలో పంటల సాగు అవసరమని కానీ కేవలం 7 లక్షల ఎకరాల్లో మాత్రమే ఇప్పటివరకు సాగు అవుతుందని ఇంకా 93 లక్షల ఎకరాల్లో పంటలు పండించినా సరిపోదని 70 శాతం నూనెలు ఇతర




దేశాల నుండి దిగుబతి చేసుకోవాల్సిన అవసరం వచ్చిందని మన తెలంగాణలో దాదాపు రెండున్నర లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతుందని సంప్రదాయ పంటలు కాకుండా కూరగాయలు పండ్లు మల్బరీ సాగు లాంటి పంటలను తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహిస్తుందని మన రాష్ట్రంలో 30 ఆయిల్ ఫాం ఫ్యాక్టరీలు ఉన్నాయని ఎకరానికి సంవత్సరానికి రెండు లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ సాగు అభివృద్ధి చేయడానికి రైతులకు ఏది లాభం అనుకుంటే దానిని అభివృద్ధి చేయడానికి తమ వంతు కృషి చేస్తామని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారులు ఆకుల వేణు ఏఈఓ తారా దేవి ఆయిల్ పెడ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఒక వరం

## జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

శనివారంచేర్యాల పట్టణంలో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. గౌరయపల్లి గ్రామానికి చెందినపెద్ది తిరుపతిరెడ్డికి 60000/%-%, రసులాబాద్ గ్రామానికి చెందినముశిని ప్రభాకర్ కు 60000/%-%, ఐనాపూర్ గ్రామానికి చెందిన దేవరాయ రజితకు



32500/%-%,తపస్ పల్లి గ్రామానికి చెందిన రుద్రారం సిద్దులుకు17,500/%-%సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేశం, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ మెరుగు కృష్ణ, మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు బొచ్చు ఎల్లయ్య యాదవ్, మండల కార్యదర్శి పంజాల మల్లేశం, పాక్స్ డైరెక్టర్ నరసింహులు గౌడ్ , మండల ఆర్గనైజర్ సెక్రెటరీ జంగాని రవి, వివిధ గ్రామల అధ్యక్షులు జనగాం శ్రీకాంత్, దండ్యాల నరసింహారెడ్డి, పుట్ట రమేష్, దేవరాయ రాజలింగం నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ పై బీజేపీ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి...!

## రేవంత్ సర్కార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం అభినందనీయం...!!

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్..!!!

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో బీసీలకు రాజకీయాల్లో..శాతం రిజర్వేషన్ కలిస్తూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడం చారిత్రాత్మక నిర్ణయమని... రాష్ట్ర క్యాబినెట్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్



కల్పించడం అభినందనీయమని... బచ్చన్నపేట మండల సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు. ఈ సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం వారు మాట్లాడుతూ... రేవంత్ సర్కార్ బీసీల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ... అసెంబ్లీలో బిల్లును ఆమోదింపజేశారన్నారు. బీసీ రిజర్వేషన్ పై బీజేపీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి బిల్లు ఆమోదం పొందేందుకు కృషి చేసి బీసీల పై తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో... సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నిరూపితమైందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ... అన్ని వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందన్నారు. బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

# రక్తం ఇస్తామంటూ మోసం చేస్తున్న ముఠాలు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



ఇటీవల కాలంలో పెరిగిపోతున్న ఘటనలు. డబ్బులు ఇచ్చి అల్లాడిపోతున్న బాధితులు. ఓ వైపు ప్రాణం పోతున్న వారు రక్తం కోసం ఎదురు చూస్తుంటే.. ఇదే అవకాశంగా తీసుకుని వారి దగ్గర నుంచి డబ్బులు దండుకుంటున్నారు కొందరు దుర్మార్గులు. మానవత్వానికి మాయనిమచ్చగా మిగులుతూ నిలువెల్లా దోపిడీ చేస్తున్నారు. ఫలానా వ్యక్తి ఆసుపత్రిలో చావు బతుకుల్లో ఉన్నాడు.. ఈ గ్రూప్ రక్తం కావాలని రోగి సంబంధీకులు వాట్సాప్ గ్రూపుల్లో రిక్వెస్ట్ లు పెడుతుండటం మనం చూస్తూనే ఉంటాం. ఇదే అవకాశంగా కొందరు ముఠా తాము రక్తదానం ఇస్తామంటూ వారికి ఫోన్ చేసి ఆశపెడుతున్నారు. అయితే, తాము ఊరి నుంచి రావడానికి కారు ఛార్జీలు ఇవ్వాలని కోరుతుండటంతో రోగి తరఫు వారు గూగుల్ పే, ఫోన్ పే ద్వారా డబ్బులు పంపిస్తున్నారు. అనంతరం, ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకుంటున్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ట్రూ హెల్పింగ్ హాండ్స్ జాయింట్ సెక్రెటరీ బైకానీ శ్రీశైలం యాదవ్, రోహిత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆపదలో ఉన్నవారిని ఇలా మోసం చేసేవారిపై పీడీ చట్టాలు ప్రయోగించి అత్యంత కఠినంగా శిక్షించాలని కోరారు.

# తప్పిపోయిన ఇద్దరు చిన్నారులను జీడిమెట్ల పోలీసుల సహాయంతో తల్లిదండ్రుల చెంతకు చేర్చిన యువకుడు

**అక్షిత న్యూస్ / గాజులరామారం :**

తప్పిపోయిన ఇద్దరు చిన్నారులని గంటలోపు పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసు అధికారుల వివరాల ప్రకారం శనివారం ఉదయం గాజులరామారంలోని సంజయ్ గాంధీ నగర్ ప్రాంతంలో ఇద్దరు చిన్నారులు తల్లిదండ్రుల నుంచి విడిపోయి ఒంటరిగా తిరుగుతున్నారు. ఉదయం 9:30 ప్రాంతంలో ఆ చిన్నారులను గమనించిన ఉప్పరి శ్రీకాంత్ అనే ఓ యువకుడు ఆ చిన్నారులను వెంటనే జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లాడు. ఆ చిన్నారులకు పైన చొక్కా కూడా లేకపోవడంతో కొత్త బట్టలు తెప్పించి వారికి ఇచ్చి , అల్పాహారం ఏర్పాటు చేశారు. జీడిమెట్ల పోలీస్ సిబ్బంది చిన్నారులను ఆదరిస్తూ వారికి భరోసానిచ్చారు. మహిళా సిబ్బంది ఎంతో ఆదరంగా పిల్లల్ని దగ్గరుండి ఓదార్చారు, ఏడుపు ఆపేలా చేయడంతో పాటు అల్పాహారం కూడా పెట్టారు . షయాన్ (7) , అబ్జర్వ్ (5)గా గుర్తించబడిన ఈ చిన్నారుల ఫోటోలు పోలీస్ స్టేషన్ సోషల్ మీడియా పేజ్‌లో షేర్ చేయడంతో, వెంటనే వారి తల్లిదండ్రులకు సమాచారం చేరింది. కేవలం ఒక గంటలోనే తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పిల్లలను హత్తుకొని కన్నీరుమున్నీరు అయ్యారు . పోలీసుల తక్షణ స్పందన తీరుని చూసి పలువురు హర్షం వ్యక్తం చేసారు. ఈ ఉదంతంలో ముఖ్య పాత్ర పోషించిన ఉప్పరి శ్రీకాంత్‌ను జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ ప్రత్యేకంగా సన్మానించారు. శ్రీకాంత్ చూపిన సామాజిక బాధ్యత, మానవతా దృక్పథం అందరికీ ఆదర్శంగా నిలిచింది అని పేర్కొన్నారు.







# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తుంగతుర్తిలో అడుగుపెట్టే అర్హత లేదు

## మాజీ ఎమ్మెల్యే గాదరి.

**తిరుమలగిరి , అక్షిత ప్రతినిధి:**

ఎన్నికల ముందు సాధ్యం కానీ హామీలతో ప్రజలను మోసం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తుంగతుర్తి నియోజకవర్గంలో అడుగుపెట్టే అరతలేదని బిఆర్ఎస్ నాయకులు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు శనివారం నాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అధికారంలోకి రావడానికి ఆరు గ్యారెంటీ ల పేరుతో420 హామీలను ఇచ్చి మాయమాటలతో అధికారం లోకి వచ్చిన రేవంత్ రెడ్డికి తుంగతుర్తి నియోజకవర్గంలో అడుగుపెట్టి అర్హత లేదని ఆయన చెప్పారు ఇచ్చిన గ్యారంటీలలో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని అని చెప్పారు తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఇచ్చిన హామీలు కూడాహామీలు అమలు కాలేదని అని చెప్పారు తుంగతుర్తి నియోజకవర్గం లో రైతుబంధు రైతు రుణమాఫీ కళ్యాణ లక్ష్మి అమలుక కావడం లేదని ఆయన అన్నారు అలాగే స్థానిక శాసనసభ్యుల మందుల సామేలు సొంత గ్రామం అడ్డగూడూరు మండలం ధర్మారం తో పాటు జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సొంత గ్రామం తాటిపాముల ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్వంత శాలిగౌరారం గ్రామాల్లోనే నేటి వరకు ప్రభుత్వ పథకాలు అమలు కాక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు ఈ విషయంపై తాను బహిరంగ విచారణకు సిద్ధమని అని చెప్పారు ఒకవేళ ఈ గ్రామాల్లో అన్ని పథకాలు అమలు అయినట్లయితే తాను రాజకీయాల నుండి తప్పుకుంటానని అన్నారు ఒకవేళ అమలు కాకపోతే వారు తమ పదవులకు రాజీనామా చేస్తారని ఆయన సవాల్ విసిరారు ఈ విషయంపై బహిరంగ విచారణ జరపాలని ఆయన



కోరారు నియోజకవర్గంలో 1200 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని ప్రకటిస్తున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు జరిగిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని అలాగే అభివృద్ధిపై ఏ గ్రామాల్లో ఏమి చేయాలో కనీస అవగాహన కూడా లేదని ఆయన అన్నారు ఇప్పటికైనా దమ్ముంటే శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన కోరారు గత తమ ప్రభుత్వంలో మంజూరైన పథకాలకే ఇప్పుడున్న శాసనసభ్యులు మందుల సామేలు శంకుస్థాపనలు చేస్తున్నారు తప్ప కొత్తగా మంజూరైనవి ఏమీ లేవని ఆయన అన్నారు. ఒకవేళ మంజూరు అయితే జీవో కాఫీలతో ప్రజల ముందుకు రావాలని ఆయన సవాల్ విసిరారు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వహంలోనే ఎంతో అభివృద్ధి జరిగిందని అని చెప్పారు గతంలో తుంగతుర్తి నియోజకవర్గానికి శ్రీరాంసాగర్ ద్వారా 17 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందించగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్ జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి సహకారంతో కాళేశ్వరం ద్వారా 1,25,000 ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందని ఆయన చెప్పారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక స్థానిక శాసనసభ్యులు కనీసం పంటలకు నీరు అందడం కూడా లేదని అని విమర్శించారు రైతుల పండించిన ధాన్యాన్ని ఐకెపిల ద్వారా కొనుగోలు చేయడంలో జాప్యంతో పాటు లారీలు రాక రైతులు చాలా ఇబ్బందులకు గురయ్యానని ఆయన అన్నారు కనీసం ధాన్యాన్ని కొనియంత స్తోమత కూడా ఈ ప్రభుత్వం దగ్గర లేదని ఆయన చెప్పారు ఈ విలేకరు సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి రైతు సమన్వయ సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎస్కె రజాక్ నాగారం మండల శాఖ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య తుంగతుర్తి మండల శాఖ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అడ్డగూడూరు మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి జాజిరెడ్డిగూడెం మండల శాఖ అధ్యక్షులు గుండ గాని సోమేష్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు కల్లెట్లపల్లి శోభన్ బాబు గుండగాని అంబయ్య ధూపటి రవీందర్ మోరిసెట్టి ఉపేందర్ తెడ్డు భాస్కర్ కందుకూరి బాబు వై రవిందర్ సురేందర్ అనగందుల మల్లేష్ వీరయ్య మాజీ సర్పంచులు దరావత్ దేవా, రవి టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ మనం బుక్ ఆఫ్ రికార్డు భారత్ యూత్ ఐకాన్ నేషనల్ అవార్డు

### – ముఖ్యఅతిథిగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నేరెళ్ల మాల్యాద్రి

### పోలీస్ ఉద్యోగం చేస్తూనే నిరుద్యోగులకు సహాయం






**ఆలేరు, అక్షిత ప్రతినిధి :**

ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన బండారి ప్రసాద్ ముదిరాజ్ ఒకవైపు పోలీసు ఉద్యోగం చేస్తూనే తను ఉద్యోగం సాధించడానికి పడ్డ కష్టం ఇంకొక నిరుపేద విద్యార్థి పడవద్దు అనే ఉద్దేశంతో స్టేట్,సెంట్రల్ పోలీస్ జాబ్స్ కు చదివే వారికోసం 2023 లో సైనిక గ్రూప్ ను స్థాపించి రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న నిరుపేద విద్యార్థులను ఉత్తేజపరుస్తూ వాట్సాప్ మాధ్యమం ద్వారా 8000 మందికి పైగా ఉచిత ఆన్లైన్ క్లాసెస్,స్టడీ మెటీరియల్స్,ప్రాక్టీస్ పేపర్స్,అందుబాటులో ఉంచాడు. బుక్స్,షూస్ కొనుక్కోలేని వారికి దాతల సహకారంతో సమకూరుస్తూ ఇప్పటివరకు 175 మంది ఇండియన్ ఆర్మీ,స్టేట్ పోలీసులో ఉద్యోగాలను సంపాదించారు.ప్రతి 2 నెలలకు ఒకసారి 30 మందికి ఉచిత శిక్షణ,భోజన,వసతి సౌకర్యం కల్పిస్తూ దేశ సైనికులుగా తీర్చిదిద్దుతున్న బండారి ప్రసాద్ ముదిరాజ్ సేవలను గుర్తించిన మనం ఫౌండేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ వారు సైనిక గ్రూప్ ఫౌండర్ బండారి ప్రసాద్ ముదిరాజ్ కు ఇంటర్నేషనల్ మనం బుక్ ఆఫ్ రికార్డు,భారత్ యూత్ ఐకాన్ నేషనల్ అవార్డును శ్రీ త్యాగరాయ గానసభలో అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ చక్రవర్తి,హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నేరేళ్ల మాల్యాద్రి,మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి,సి.ఐ పురుషోత్తం, పాల్గొన్నారు.

# తిరుమలగిరిలో బస్సు డిపోను వెంటనే ఏర్పాటు చేయాలి.

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

తిరుమలగిరిలో బస్ డిపోను వెంటనే ఏర్పాటు చేయాలని, ఆ ప్రస్తావన లేకుండా సీఎం సభ పెడితే అడ్డుకొని తీరుతామని తిరుమలగిరి బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య అన్నారు. తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయాలని బస్ డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో అనేక దఫాలుగా మంత్రులకు ఎమ్మెల్యేలకు కలెక్టర్ కు అనేకమంది అధికారులకు మెమోరండం ద్వారా వినతి పత్రాల ద్వారా తెలియచేయడం జరిగినది రేపు 14వ తారీకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా తిరుమలగిరి కి రావడం జరుగుతుంది మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు బస్ డిపో సాధన కమిటీ ముఖ్యమంత్రి తుంగతుర్తి ప్రాంతం అనేక విధాలుగా వెనకబడి ఉన్నది వీటన్నిటిని తమరు పరిష్కరిస్తారని, ఈ ప్రాంత ప్రజలు కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు. అనేక వనరులు బస్ డిపో ముడిపడి ఉన్నవి అందుకని తక్షణమే బస్ డిపో ఏర్పాటు చేయాలని బస్సు డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య కోరడమైనది

# మల్కాపూర్ బి ఆర్ ఎస్ కన్వీనర్ గా ముదిగొండ వెంకటేష్

**చౌటుప్పల్,అక్షిత ప్రతినిధి**

చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామ కన్వీనర్ గా ముదిగొండ వెంకటేష్ ను మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు అనంతరం మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన ముదిగొండ వెంకటేష్ ను అభినందించారు, శాలువాతో సన్మానించారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురావెయ్యాలని వారికి సూచించారు,ఇట్టి కార్యక్రమంలో పార్టీ వివిధ హెూదా గల నాయకులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం చేసిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ఆలేరు, అక్షిత ప్రతినిధి :**

ఆలేరు మండలం కొలనుపాక గ్రామం రాకేష్ నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి బిటెక్ చదువు కోసం ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తన నెల జీతంలో నుండి ఆర్థిక సహాయం అందజేశారు.తన తండ్రి నగేష్ కు కళ్ళు కనిపించకపోవడంతో తో ఎలాంటి ఉపాధి లేదు,దీంతో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యని వారు ఆశ్రయించారు.దీంతో బీర్ల అయిలయ్య తన నెల జీతంలో నుండి వారికి సహాయం అందజేశారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ బాగా చదివి ఉన్నతమైన శిఖరాలను అందుకోవాలని ఆశీర్వదించాడు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బందారంలో డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమం

**కొండపాక/ అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా కొండపాక మండలంలోని బందారం గ్రామంలో శనివారం రోజున యువత చెడుదారిన పడకుండా సిద్దిపేట త్రీ టౌన్ సిఐ విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు సీఐ విద్యాసాగర్ మాట్లాడుతూ నేటి సమాజంలో యువత చెడు అలవాట్లకు అలవాటు పడి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ముఖ్యంగా మార్పు అనేది మన ఇంటి వద్దనుండే ప్రారంభించాలన్నారు తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పిల్లల ప్రవర్తన కనిపెట్టే బాధ్యత తల్లిదండ్రుల పైనే ఉండాలన్నారు నేటి పరిస్థితులలో చెడు అలవాట్లు అనగా సిగరెట్, గుట్కా మద్యం, డ్రగ్స్, అతిగా మొబైల్ వాడడం తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు కనిపెట్టి వాటికి బానిస అయితే కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించాలన్నారు ముఖ్యంగా యువత డ్రగ్స్ కు అలవాటు పడకుండా నివారణ పిల్లలకు పాఠశాల స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తే మాకు తెలియజేస్తే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అనంతరం గ్రామంలో డ్రగ్స్ అవేర్నెస్ గురించి 2కే రన్ నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బట్ట పరశురాములు,మాజీ ఎంపీపీ రాగళ్ల దుర్గయ్య, భగవాన్ రెడ్డి, బందారం ఉద్యోగుల సంక్షేమ సంఘం, సిద్దిపేట వాకర్స్ అసోసియేషన్, దుద్దెడ వాకర్స్ అసోసియేషన్, గ్రామ పెద్దలు, కొలుపుల గంగాధర్, గంగుల వెంకటేశం, బిజెపి మండల అధ్యక్షులు, నీలసత్యం, బడే కోల్ నరేష్, బట్ట నరేష్, రాగల మహేష్, గ్రామ యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# చిలుకూరు గడ్డకే వన్నె తెచ్చిన బిడ్డ "దొడ్డ"

**నేలకొరిగిన కమ్యూనిస్టు వృక్షం దొడ్డ నారాయణ రావు**

**దొడ్డ మరణంతో కదిలిన అగ్ర నాయకులు**

**శోకససంద్రంలో చిలుకూరు**

**అంత్యక్రియలకు హాజరైన ప్రముఖులు సిపిఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ, ఎమ్మెల్యే పద్మావతి, కూనంని, ఎమ్మెల్సీ సత్యం,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, జూలకంటి, బొల్లం**







**కోదాడ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మునగాల పరగణ చరిత్రకెక్కింది. ఈ గడ్డమీద ఎందరో నాయకులు రజాకార్లను ఎదిరించి.. ఎర్ర జెండా పట్టుకొని అజ్ఞాతాల్లోకి వెళ్లి జైళ్ళ పాలై జీవితాలు త్యాగం చేశారు. ఆ కోవలోని చిలుకూరు గడ్డపై సాధారణ రైతు కుటుంబానికి చెందిన దొడ్డ అప్పయ్య, వెంకమ్మలకు ఆరో సంతానంగా దొడ్డ నారాయణరావు పురుడు పోసుకున్నారు. గంపడంత కుటుంబం కావడంతో అప్పయ్య ఎవరికి పెద్ద చదువులు చదివించలేదు. అక్షర జ్ఞానం మాత్రమే కలిగిన దొడ్డ నారాయణరావు విప్లవాల గడ్డ నల్లగొండ జిల్లా చిలుకూరు మట్టితోనే కమ్యూనిస్టు నేతగా ఎదిగారు. బాల్యం నుండే కమ్యూనిస్టు భావజాలంతో ఎదిగిన నారాయణరావు పార్టీ పోరాటాల్లో క్రియాశీలకంగా ఉండి రహస్య జీవితం గడిపారు. నారాయణరావు అజ్ఞాతంలో ఉండగా నాటి పోలీసులు నారాయణ రావు కుటుంబాన్ని అనేక ఇబ్బందులకు గురి చేశారు. ఎన్ని ఇబ్బందులు ఎదురొచ్చిన నారాయణరావు అదరలేదు. బెదరలేదు. నాడు ఎత్తిన జెండా నేటి వరకు దించలేదు. కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం.. ఆ పోరాటంలో మలుపు తిప్పిన ఆంధ్ర మహాసభ 1941లో చిలుకూరిలోని రావి నారాయణరెడ్డి కాలనీలో ఎనిమిదవ ఆంధ్ర మహాసభగా పేరొందింది. ఆంధ్ర మహాసభ నిర్వహణ ప్రచారంలో దొడ్డ నారాయణరావు క్రియాశీలక పాత్ర పోషించారు. రజాకార్ల దౌర్జన్యాలను ఎండగెట్టారు. ఈ క్రమంలోనే మూడేళ్ల పాటు నల్లమల అడవుల్లో అజ్ఞాత జీవితం గడిపారు. భారత్ చైనా యుద్ధం సమయంలో 1962లో 18 నెలలు చంచల్ గూడ, రాజమండ్రి జైలులో జైలు జీవితాన్ని చవిచూశారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజా నాయకత్వాన్ని వదలకుండా చిలుకూరు బిడ్డగా చిలుకూరు గడ్డపై దొడ్డ తనదైన శైలిలో ముద్రవేశారు. సిపిఐ పార్టీని భుజాన మోస్తూ ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శిగా జిల్లావ్యాప్తంగా పార్టీ బలోపేతానికి నిద్రాహారాలు లేకుండా కృషి చేశారు. స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరి పోసిన గ్రంథాలయ ఉద్యమంలో ఆయన చురుకైన పాత్ర పోషించారు. ఇప్పటికీ చిలుకూరు గ్రంథాలయం రాష్ట్రంలోనే పేరుగాంచి ఉంది. అనంతరం ప్రజాక్షేత్రంలో చిలుకూరు గ్రామానికి 25 సంవత్సరాలు ఏకధాటిగా సర్పంచిగా పనిచేసి చరిత్ర సృష్టించారు. అనంతరం పదేళ్లపాటు ఎంపీపీగా పనిచేసి మండల వ్యాప్తంగా నిస్వార్థంగా మచ్చ లేకుండా పనిచేశారు. సొసైటీ చైర్మన్ గా ఐదు సంవత్సరాలు పనిచేసి రైతాంగం అభివృద్ధికి కృషి చేశారు. జిల్లా బ్యాంకు డైరెక్టర్ గా పనిచేసి జిల్లాకే వన్నెతెచ్చారు.

## కదిలిన అగ్రనాయకత్వం

కమ్యూనిస్టు యోధుడు కన్ను మూయడంతో పార్టీలకతీతంగా అగ్రనాయకత్వాలు చిలుకూరుకు పయనం అయ్యాయి. సిపిఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ దొడ్డ నారాయణరావు అంత్యక్రియలకు హాజరై పాడే పట్టి కమ్యూనిస్టు యోధునికి నివాళు లర్పించారు. సిపిఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కోనమ కూనంనేని సాంబశివరావు, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్, ఎమ్మెల్సీ సత్యం, మాజీ ఎమ్మెల్యేలు పల్లా వెంకటరెడ్డి , బొల్లం మల్లయ్య యాదవ్, జూలకంటి రంగారెడ్డి పలువురు సిపిఐ, సిపిఎం అగ్ర నేతలు, జిల్లా, మండల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు హాజరై నివాళులర్పించారు. గ్రామంతో పాటు మండలం శోకసంద్రంలో మునిగింది. అంత్యక్రియలకు మండలం కదిలింది. అంత్యక్రియల ర్యాలీ ఎర్రజెండాలతో రెపరెపలాడింది.

